57345

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

డిసెంబర్ 21, 2008

హ్యాపీబర్త్‌డే

(2008 డిసెంబర్-21 నుంచి
2008 డిసెంబర్-27 వరకు)

పి. శృతి
2సం॥, డిసెంబర్-2006
మంజుల-అంజయ్య
ధర్మన్నగూడ-రంగారెడ్డి

కె. ఐశ్వర్య
2సం॥, డిసెంబర్-26
గంగ-సత్యశీలన్
ప్రత్తిపాడు-గుంటూరు

జి. జస్వంత్‌రాల్ఫ్
6సం॥, డిసెంబర్-24
బ్యూలా-శ్యాంబాబు
దేవరాజుగట్టు-ప్రకాశం

వి. కీర్తి
7సం॥, డిసెంబర్-22
రాణి-కొండయ్య
పినిరెడ్డిగూడెం-ఖమ్మం

వి. జ్యోత్స్న
9సం॥, డిసెంబర్-25
రాణి-కొండయ్య
పినిరెడ్డిగూడెం-ఖమ్మం

జి.శాయిఆశ్రిత
4సం॥, డిసెంబర్-27
పద్మ-శ్రీనివాస్
ఆల్వాల్-హైదరాబాద్

జి.వినయ్‌కుమార్
డిసెంబర్-21
లక్ష్మి-శ్రీనివాసరావు
పెదగంట్యాడ-విశాఖపట్నం

టి. అనిరుద్
1సం॥, డిసెంబర్-2007
గీత-బుజ్జిబాబు
పేరాపురం-విజయనగరం

షేక్ ఇర్ఫాన్‌అలి
1సం॥, డిసెంబర్-2007
షాహీన్-జహంగీర్
మౌలాలి-హైదరాబాద్

కె. లావణ్య
7సం॥, డిసెంబర్-25
లక్ష్మి-త్రినాధరావు
ఇలిసిథపురం-శ్రీకాకుళం

ఎస్.సాత్విక
డిసెంబర్
సుజాత-బోసుబాబు
తాడేపల్లిగూడెం

టి. భవిత
6సం॥,
డిసెంబర్-2002
ఇందిర-స్కైలాబ్‌బాబు
మహబూబాబాద్-వరంగల్

యోగానందు
8సం॥, డిసెంబర్-24
సుజాత-వేణు
కడప

మనలో మాట

'గీతా' సారాంశం

ఓ గీతను చెరపకుండా దానిని చిన్నదిగా మార్చాలంటే ఏం చేయాలి? దాని పక్కనే పెద్ద గీత గీయాలి. ఈ సూత్రాన్ని లేదా తర్కాన్ని మనం చిన్నప్పుడెప్పుడో నేర్చుకొని ఉంటాం. మనలో చాలామందిమి దానిని తెలివైన తమాషాగా ఆస్వాదించి, అప్పటితో వదిలేసి ఉంటాం. కానీ, కొంతమంది దాన్నలా వదిలేయరు. దాంతో, రకరకాల ప్రయోగాలు చేస్తారు. ప్రయోజనాలూ సాధిస్తారు. ఉదాహరణలు కావాలంటే కోకొల్లలు.

★ ఓ ఊళ్లో ఓ పేద ముసలమ్మ ఊరుమ్మడి స్థలంలో గుడిసె వేసుకొని, నివసిస్తోంది. ఆ స్థలంపై కన్నేసిన 'పెద్ద మనిషి'- ఓ అర్ధరాత్రి వేళ తన మనుషుల చేత పాక పీకేయించాడు. ముసల్ది ఏ పంచకో చేరిపోతే- ఆ స్థలాన్ని కబ్జా చేయొచ్చన్నది అతడి దురాలోచన. కానీ, ఊరి జనం అయ్యో పాపం అన్నారు. పెద్ద మనిషిని తిట్టుకున్నారు. ముసలమ్మకు మళ్లీ అక్కడే ఇల్లు నిర్మించటానికి సన్నద్ధమయ్యారు. కానీ, ఆ రాత్రి పెద్ద అగ్ని ప్రమాదం సంభవించింది. పెద్దమనిషి మేడ తప్ప మిగతావారి కమ్మలిళ్లు అన్నీ కాలిపోయాయి. తెల్లారేసరికి ఎవరి కష్టంలో వాళ్లు పడ్డారు. ముసలమ్మను మర్చిపోయారు. పెద్దమనిషి చాలా పెద్ద మనసు చేసుకొని అగ్నిప్రమాద బాధితులకు అన్నదానం చేశాడు. జనం అతడి దానగుణానికి జేజేలు పలికారు.

★ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికులు వేతనాలు పెంచమని ఆందోళనలకు దిగారు. అర్జీలిచ్చారు. విజ్ఞప్తులు చేశారు. ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలూ ... ఇలా అన్ని పద్ధతుల్లోనూ నిరసన తెలిపారు. అయినా, యజమాని స్పందించలేదు. ఆఖరిగా సమ్మెకు దిగారు. ఇదే అదనుగా యజమాని ఫ్యాక్టరీకి లాకౌట్ ప్రకటించాడు. బ్యాంకు అప్పులకు ఈజీగా ఎగనామం పెట్టగలిగాడు.

★ పువ్వు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉప్పూ టమాటాలతో సహా నిత్యావసరాల ధరలు ఆకాశానికెక్కాయి. జనం గగ్గోలు పెట్టారు. వీధుల్లోకి వచ్చారు. 'అన్నమో రామచంద్రా' అని అలమటించారు. అప్పుడేమైంది? అధ్వానంగా ఎవరు ముందు గిల్లారోగానీ, కార్గిల్లు యుద్ధం మొదలైంది. ప్రేమమైకంలోనే కాదు, యుద్ధసమయంలో కూడా ఆకలిదప్పికలూ, అవసరాలూ గుర్తుకు రావు. దేశభక్తి ఉప్పొంగింది. మన సైనికుల ధైర్యసాహసాలతో పొరుగుదేశం పలాయించింది. దేశం సంబరాలు జరుపుకుంది. ఆ తరువాత ఏమైంది? దిగిపోవాల్సిన పువ్వు పార్టీ మళ్లీ పల్లకీ ఎక్కింది.

ఆ ఊరి పెద్ద మనిషీ, ఫ్యాక్టరీ యజమానీ, ఈ పువ్వు పార్టీ... 'గీత' సూత్రాన్ని పక్కాగా పాటించబట్టే పైన చెప్పిన ఫలితాలు సాధ్యమయ్యాయి. ఛీఛీల స్థానే వాహ్వాహ్వాలు వచ్చి వాలాయి. అయితే, ఈ 'గీతా'సారాంశం అందరికీ వంట బట్టదు. అది ఏ కొందరికో చాతనవుతుంది. ఇన్నాళ్లూ ఇది పువ్వు పార్టీ వాళ్లకి మాత్రమే బాగా కలిసొచ్చిన విద్య అనుకునేవాళ్లం. ఇప్పుడు వరంగల్ పోలీసులు కూడా ఆ విద్యలో రాణిస్తున్నారు. వాళ్ల నిర్లక్ష్యంపై లేచిన నిరసన స్వరాలను ఎన్‌కౌంటరుతో అభినందనల పర్వంగా మార్చుకోవడమంటే మాటలా?! ఇక జనమే బహుపరాక్!

ఈ సంచికలో....

టపా	...	2
విజ్ఞాన వీచిక	...	3
కవిత్వమ్	...	4
చూద్దామా	...	6
మంచి పుస్తకం	...	10
బాలనేస్తాలు	...	12
రుచి	...	16
క్రైమ్ కథ	...	17
అట్టమీది కథ	...	18
కొత్త పుస్తకాలు	...	28

ఇంకా...

ఆరోగ్యం ...8

కత్తిగాటు లేకుండానే క్యాన్సర్ చికిత్స

కథ ... 22

ప్లాస్టిక్ నవ్వు

మనసా తెలుసా ... 24

చదవాలని ఉన్నా

సమ్‌థింగ్ స్పెషల్ ... 25

చిన్ని ప్రపంచంలో ఎన్ని ఆటుపోట్లో



ఎన్నో విషయాలు తెలిశాయి

డిసెంబర్ 7, ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో మీరు మాకు అందించిన ప్రత్యేక వ్యాసం 'ఉగ్రవాదం దీనికి తన, మన లేవు' చాలా వాస్తవంగా, ఎంతో అద్భుతంగా ఉంది. ప్రతి పాఠకుణ్ణి ఆలోచింప జేసింది. ఇదే సంచికలో గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు గారి వ్యాసం, ఓ మంచి పుస్తకంలో మహానటి సావిత్రి వ్యాసం మాకు బాగా నచ్చాయి. మా ఇంటిల్లిపాదిని చక్కగా అలరించాయి. బ్లాక్ క్యాట్ కమాండోల గురించి మాకు తెలియని ఎన్నో విషయాలు చదివి తెలుసుకున్నాం. ప్రతి పేజీ పదే పదే చదవాలనిపించింది. పాఠకులను మరింత చైతన్యవంతం చేసే మరిన్ని శీర్షికలను ప్రచురించాలని కోరుకుంటున్నాం.

వేముల పూర్ణచంద్రరావు,
కొరముక్కువానిపురం, పామర్రు.

నిన్న, నేడు, రేపు ఘంటసాలదే!!

సందర్భానుసారం పాఠకులకు శీర్షికలు అందించటంలో స్నేహకు మించినది మరొకటి లేదనిపిస్తోంది. గాన గంధర్వుడు ఘంటసాల జయంతి డిసెంబర్ 4 సందర్భంగా ఇచ్చిన వ్యాసం పాఠకులను ఆకట్టుకుంది. ఆ మహనీయుని గురించి ఎంత చదివినా ఇంకా మిగిలిందనిపిస్తుంది. సంగీత ప్రియులకైతే వేరే చెప్పాలా? ఆయన గతించి సుమారు ముప్పై ఐదేళ్లు కావస్తున్నా ఈ నాటికీ ఆయన్ని స్మరిస్తూ సంకలనాలు విడుదలౌతున్నాయంటేనే ఆయన గొప్పతనం తెలుస్తోంది. ఇలా ప్రపంచంలో ఏకొద్దిమందికో అందే అరుదైన గౌరవం. ఆయన జీవిత విశేషాలు, చలన చిత్రాలలోకి అడుగిడిన తీరు, పేరు తెచ్చిన చిత్రాలతో పాటు ప్రైవేటు పాటల గురించి వివరించిన తీరుకు ఘంటసాల అభిమానిగా ధన్యవాదాలు. ఎంతటి అధునాతన వాయిద్యాలు వచ్చినా నిన్న నాదే, నేడు నాదే, రేపు నాదేలే అంటూ భలే రంగడులో పాడిన పాట ఆయన జీవితానికి అచ్చుగుద్దినట్టుగా సరిపోతుంది. ఎందరు గాయకులొచ్చినా ఘంటసాలకు తిరుగు లేదు. అయితే ఆయన పుట్టింది తేదీ ఒకసారి పరిశీలించండి.

యర్రమోతు ధర్మరాజు,
ధవళేశ్వరం.

ఉగ్రవాదం గురించి చక్కగా చెప్పారు

స్నేహలో 'మనలో మాట' శీర్షిక ద్వారా ఎన్నో నిజాలను తెలియజేస్తున్న తీరు బాగుంది. ఈ వారం గిలిగింతల చలి అంటూ చలికున్న ప్రాముఖ్యతను వివరిస్తూ... చలికాలం గిలిగింతలకు కవులు పరవశించి పోతారని, చలికాలానికి ఉన్న ప్రత్యేకతను సినిమావాళ్లు జనం దగ్గరనుండి సొమ్ములు కాజేయటానికి ఇలాంటి సూత్రాలను వాడతారని, ఇంకా... మన రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ల తీరు తెన్నులను వివరిస్తూ, హెచ్చరికలు చేస్తున్న స్నేహకు నా అభినందనలు. ఆరోగ్యంలో ముత్యాల్లాంటి పలువరుస కావాలంటే .. అంటూ చక్కటి సూచనలను, ముచ్చటైన ఫోటోను ముత్యాల్లాంటి మాటలతో మాకందించిన కె. చరితగారికి నమస్సులు. ముంబై తాజ్ హోటల్‌ను కేంద్రంగా చేసుకుని మారణ హోమం సృష్టించిన ఉగ్రవాదుల దుర్మార్గాన్ని తెలియజేస్తూ, కమలనాథుల బండారం ఇదీ... అనీ, అసలు ఉగ్రవాదం ఎప్పుడు పుట్టిందీ, ఉగ్రవాదుల దాడి వెనుక ఎవరున్నారన్నది ప్రశ్నార్థకంగా ఉంది అంటూ ఉగ్రవాదం ముందు వెనుక ఉన్న సందర్భాన్ని వివరించిన తీరు బాగుంది. ఎం. కోటేశ్వరరావుగారు చక్కటి ఆధారాలతో ఈ వ్యాసాన్ని అందించినందుకు ధన్యవాదాలు. ప్రకృతి సహజసిద్ధమైన అతి పెద్ద జలపాతాలలో నయాగరా ఒకటి అంటూ నయాగరా వాటర్ ఫాల్స్‌ను, రెయిన్‌బో బ్రిడ్జ్‌ను ఫోటోలతో సహా చూపించినందుకు ధన్యవాదాలు. చూద్దామా పేరుకు తగిన వ్యాసాలను చక్కటి శైలిలో ప్రచురిస్తున్నందుకు నమస్సులు. ప్రజాశక్తి ఆదివారం అనుబంధ సంపాదకులకు నా ప్రత్యేక శుభాభినందనలు.

కర్రా వరప్రసాద్,
యలమర్రు.

ఆసక్తి కలిగించిన గిలిగింతల చలి

డిసెంబర్ మాసం తొలి ఆదివారం అనుబంధపు స్నేహ సంచికలో అట్టమీది కథ కోటేశ్వరరావుగారి ఉగ్రవాదం వ్యాసం కూలంకషంగా ఉంది. చూద్దామాలో నయాగరా అందాలకు మైమరచి పోయామంటే నమ్మండి. సమ్‌థింగ్ స్పెషల్ ద్వారా... శనగపాటి మురళీ కృష్ణ ఖమ్మం ఏజెన్సీలో ఉండే కొండరెడ్ల తెగకు చెందిన గిరిజనులను మాకు పరిచయం చేయడం బావుంది. లాహిరి లాహిరిలో గాన గంధర్వుడు ఘంటసాల విశేషాలు ఆయన అభిమానులకు వర ప్రసాదం లాంటిది. సినిమా కబుర్లుద్వారా వినాయకుడిగా వెలిగిపోతున్న కృష్ణుడును కలుసుకున్నందుకు చాలా సంతోషించాం. మన తెలుగు తెరకు మరో చక్కని నటుడు లభించడం చాలా సంతోషకరమైన విషయం. జయశంకర్ గారి కథ "బుక్క దత్తాద్రి" చాలా బావుంది. మనలో మాటగా గిలిగింతల చలి కబుర్లు ఆసక్తి దాయకంగా ఉన్నాయి.

నేమాన సుభాష్ చంద్రబోస్,
ఇలిసిపురం జంక్షన్, శ్రీకాకుళం.

అద్వితీయం

సినిమా ప్రియులకు కన్నుల పండుగ డిసెంబర్ తొలి స్నేహ, మహానటి కళాభినేత్రి సావిత్రి గారి గురించి మళ్లీ మళ్లీ చదివి రెండు కన్నీటి బొట్లు రాల్చాము. ప్రస్తుత నటీ, నటులకు సావిత్రి జీవితం ఒక గుణపాఠం. ఆమె జీవించింది కేవలం నలభై ఐదేళ్లయినా నాలుగు వందల సంవత్సరాల కీర్తి సంపాదించుకున్నారు. మనసే మందిరం, ప్రాణమిత్రులు వంటి చిత్రాలు పరాజయంపాలైనా సావిత్రి నటనలో పేరు పెట్టలేం. ఈ నెల చివరిలో ఆమె వర్థంతి సందర్భంగా గుర్తు చేసిన స్నేహకు ధన్యవాదాలు. అలాగే గాన గంధర్వుడు ఘంటసాల, సినిమా కబుర్లులో వినాయకుడుగా కృష్ణుడు పరిచయ భాగ్యం కలిగించారు. ఇటీవల ముంబాయిలో ఉగ్రవాదుల ఆగడాలను కళ్లకు కట్టినట్లుగా చదివించిన అట్టమీది కథ, తెలుసుకుందామా!లో బ్లాక్ కమాండోల గురించి వివరించిన తీరు అద్వితీయం.

ఒగ్గు అఖిల్ కుమార్,
ఇస్నాపూర్, మెదక్.

ఉగ్రవాదం

అట్టమీది కథ చదివి ఉగ్రవాదుల దాడులతో దేశం మొత్తం అస్తవ్యస్తమైందని తెలుసుకున్నాం. మనకు స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుండి నేటి వరకు ఉగ్రవాదానికి ఎందరో బలయ్యారు. దేశంలో ప్రధాన నగరాల్లో ఒకటైన ముంబాయి నగరంలో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం విచారకరం. దేశంలోకి ఉగ్రవాదులు ప్రవేశించకుండా పోలీసుల నిఘా ఏర్పాటు చేయాలి. ఓ మంచి పుస్తకంలో అలనాటి సావిత్రి గారు ఓ తీపి జ్ఞాపకం. చూద్దామాలో నయాగరా అందచందాలు, సమ్‌థింగ్ స్పెషల్‌లో గిరిజనుల సమస్యలు చక్కగా వివరించారు.

అనుపోజు
సంతోషినాగరాజు, రాజీవ్ కాలనీ,
విజయనగరం.

విజ్ఞాన వీచిక

యాజీవ్



వ్యర్థాల నిలయం అంతరిక్షం

పర్యావరణ కాలుష్యం గురించి మనకు తెలీనిదేముంది! మన చుట్టూ కావాల్సినంత చెత్త వుంది. కానీ పర్యావరణానికి కాస్త అతీతంగా, మన భూ వాతావరణానికి ఆవల పుంఖానుపుంఖాలుగా పేరుకుపోతున్న 'చెత్త' మరో కొత్త సమస్యను మన ముందుంచుతోంది.

అత్యంత ఎత్తులోనున్న మబ్బులకంటే ఎత్తులో మిలియన్ల కొద్దీ పనికిరాని రకరకాల అంతరిక్ష పరిశోధనా పరికరాలు, ఉపగ్రహాల అవశేషాలు మన తలపైన తిరుగుతూ వున్నాయి. వాటిలో కొన్ని సహజంగా రోదసిలో తిరుగాడే ఉల్కాశకలాలు, శిలలు వున్నాయి. కానీ చాలా వరకు మనం చేసినవే! సునీతా విలియమ్స్ చేజారిపోయిన కెమెరా, 1965లో ఎడ్‌వైట్ అనే ఆస్ట్రోనాట్ చేతితొడుగు, స్క్రూ డ్రైవర్లు, రెంచ్‌లు కూడా వాటిలో భాగాలే. ఇవన్నీ కాక ఊడిపోయిన ఉపగ్రహ భాగాలు, శకలాలు, పనిచేయడం మానేసిన ఉపగ్రహాలు... ఇవన్నీ కలిసి దాదాపు 10-15 మిలియన్ పౌండ్ల బరువున్న (భూమి కొలతలో) చెత్త అంతరిక్షంలో తిరుగుతోంది.

అంతరిక్షంలో చెత్త అనూహ్యమైన వేగంతో తిరుగుతూంటుంది. చాలా శకలాలు శబ్ద వేగంకంటే కనీసం 20 రెట్ల అధిక వేగంతో తిరుగుతుంటాయి. అంత వేగంలో అతి చిన్న ముక్క కూడా మహా విధ్వంసాన్ని కలిగించవచ్చు. మరి నిత్యం అంతరిక్షంలో తిరుగాడుతుండే అనేకానేక ఉపగ్రహాలతోపాటు తరచూ వెళ్లే రాకెట్లు అత్యంత ప్రమాదకర పరిస్థితులలో ప్రయాణిస్తున్నాయన్నమాట. 1983లో స్పేస్ షటిల్ ఛాలెంజర్‌కి ఒక ఊడిపోయిన పెయింట్ పెలుసు తాకింది. అంత దానికే స్పేస్ షటిల్ అద్దం బద్దలైంది. ఇక్కడ లోపం అద్దానిది కాదు. పెయింట్ పెచ్చుకున్న శక్తి అటువంటిది. అంతటి వేగంలో ఆ పెచ్చుకి గంటకి 30 మైళ్ల వేగంతో వెళ్లే కారుకున్న శక్తి వుంటుంది! అది పెయింట్ పెచ్చే గనుక క్షేమంగా ఛాలెంజర్ భూమికి చేరుకుంది. ఎండీవర్ షటిల్ కూడా రేడియేటర్ పానెళ్లు చిన్న చిన్న రంధ్రాలతో అతి చిన్న శకలాలు తగిలి కలిగిన రంధ్రాలు పడ్డా క్షేమంగానే తిరిగివచ్చింది.

కంట్రోల్ రూం సిబ్బంది ఉపగ్రహాలను, ఇతర అంతరిక్ష నౌకలను ఎగిరే శకలాల నుండి దూరంగా నడిపించడంలో నిత్యం నిమగ్నమై వుంటారు.

నాసాలోని స్పేస్ సర్వేలెన్స్ నెట్‌వర్క్ నిరంతరం అంతరిక్షంలోని చెత్తని గమనిస్తూవుంటుంది. నాలుగు అంగుళాల కంటే పెద్దవైన వ్యర్థ పదార్థాలు అంతరిక్షంలో దాదాపు 17000 వరకూ ఉన్నాయి. అతి పెద్దది ఒక వాన్ పరిమాణంలో ఉంది. అనేక టెలిస్కోపులు, అసంఖ్యాక ఆంటెన్నాలతో అంతరిక్ష వ్యర్థాలపై నిఘా కాస్త కష్టమైన పనే. పైగా అమిత వేగంతో కదిలే చిన్న చిన్న పదార్థాలను ట్రాక్ చేయడం అసాధ్యం కాకపోయినా ఆయాసంతో కూడుకున్న పనే.

ఈ నిఘా శాస్త్రవేత్తలకి మరో సమస్య వుంది. ఒక శకలం ప్రస్తుతం ఎక్కడ వుంది? అది భవిష్యత్తులో ఎక్కడవుంటుంది? ప్రతి రోజూ ప్రతి శకలాన్నీ వాళ్లు ఊహించిన ప్రదేశంలో గుర్తించగలగాలి. ఒకవేళ ఏ ఒక్క శకలమైనా 'తప్పిపోతే' ఇక ఊహించని ప్రమాదం పొంచివున్నట్టే. అయితే కొన్ని శకలాలు పూర్ణవృత్తంలో తిరుగుతుంటే ఇంకొన్ని దీర్ఘవృత్తంలో తిరుగుతాయి. అటువంటి వాటివల్లే లెక్కల్లో చిక్కులొస్తాయి. ప్రస్తుతానికి శాస్త్రవేత్తలు నాలుగురోజుల ముందువరకూ శకలాల కదలికలను, అంచనా వేయగలుగుతున్నారు. లక్షలాది శకలాలను విడివిడిగా ట్రాక్ చేయడం కష్టమైన పని కాబట్టి ఆకాశంలో ఒక భాగం నుండి ఎన్ని శకలాలు వెళ్తాయో లెక్క గట్టి, కంప్యూటర్ ద్వారా మిగతా సమాచారాన్ని అంచనా వేస్తున్నారు.

రాబోయే కాలంలో ఈ వ్యర్థపదార్థాలే ఒకదానినొకటి ఢీకొనే ప్రమాదమూ లేకపోలేదంటున్నారు నిపుణులు. అపుడు వ్యర్థాలు మరింత ఎక్కువయ్యే అవకాశం వుంది.

మరి ఈ సమస్యను అధిగమించడం ఎలా? కనీసం పెద్దపెద్ద శకలాలనైనా భూమికి తీసుకురాగలిగితే మంచిదే. కానీ అటువంటి టెక్నాలజీ చాలా వ్యయప్రయాసలతో కూడుకున్నది. ఇక మిగిలింది అంతరిక్షంలోనే చెత్తని ధ్వంసం చేయడం. ప్రస్తుతం ఆ దిశలో పరిశోధనలు జరుగుతున్నాయి.

అయినా, చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు అసలు వ్యర్థాల్ని అలా అంతరిక్షంలో వదిలివేయడమే తప్పు అంటున్నారు విమర్శకులు. ఇప్పటికే భూమిని అటువంటి సంకుచిత దృష్టితో దాదాపు నాశనం చేశాం. ఇక మన చెత్త అలవాట్లను అంతరిక్షంలోనూ ఆచరిస్తూ దాన్ని కూడా పాడు చేసే దిశలో వున్నాం.

ఒకవేళ ఈ విశాల విశ్వంలో ఎక్కడైనా బుద్ధి జీవులువున్నా, వారు ఎప్పుడైనా మన ఉనికిని కనుగొన్నా, మన పట్ల వారి అభిప్రాయం ఎలా వుండవచ్చో ఊహించుకోవడం కష్టమేం కాదు. అంతెందుకు రాబోయే తరాలవాళ్లే మనల్ని ప్రకృతి వినాశనకారులుగానూ, ఇప్పుడు అంతరిక్ష వినాశనకారులుగానూ పరిగణిస్తారనుకోవడం తప్పేమీకాదు.

నిత్యం అంతరిక్షంలో తిరుగాడుతుండే అనేకానేక ఉపగ్రహాలతోపాటు తరచూ వెళ్లే రాకెట్లు అత్యంత ప్రమాదకర పరిస్థితులలో ప్రయాణిస్తున్నాయన్నమాట. 1983లో స్పేస్ షటిల్ ఛాలెంజర్‌కి ఒక ఊడిపోయిన పెయింట్ పెలుసు తాకింది. అంత దానికే స్పేస్ షటిల్ అద్దం బద్దలైంది. ఇక్కడ లోపం అద్దానిది కాదు. పెయింట్ పెచ్చుకున్న శక్తి అటువంటిది. అంతటి వేగంలో ఆ పెచ్చుకి గంటకి 30 మైళ్ల వేగంతో వెళ్లే కారుకున్న శక్తి వుంటుంది! అది పెయింట్ పెచ్చే గనుక క్షేమంగా ఛాలెంజర్ భూమికి చేరుకుంది.

ఇదేమి రాజ్యం!

మఉని

అమ్మ పక్కలో వెచ్చగా పడుకుని
చక్కగా "చందమామ" కథలు వింటున్నప్పుడు
కీకారణ్యంలో క్రూర మృగాలుంటాయని
కనిపిస్తే కొరుక్కు తింటాయని తెల్సింది
కాని, అవి కథలే కదా అనుకున్నా.

మా ఊళ్లో ఇసుక తిన్నెల మీద కూర్చొని
భాగవతులు ఆడే భారతాన్ని చూసినప్పుడు
సూది మోపినంత స్థలం ఇవ్వనంటూ
సమరానికి సై అన్న సుయోధనులుంటారని
కామాంధకారంతో/కన్నూమిన్నూ కానని కీచకులుంటారని విన్నా!

రాజధాని నడిబొడ్డున రోడ్లపై
తలలపై లాఠీలు తాండవమాడినప్పుడు
ముదిగొండ మారణహోమంలో
ప్రాణాలను ఎగరేసుకెళ్లిన 'ఏకే'లను చూసినప్పుడు
అన్యం పుణ్యం ఎరుగని మన్యం మగువలు
మూకుమ్మడిగా మానభంగం చేయబడ్డప్పుడు
అప్పుడు.... నిజమనిపించింది
కథల్లోని క్రూర మృగాలు,
పురాణాల్లోని 'ప్రతి నాయకులు'
ఇప్పుడు
ఖాకీలు కప్పకున్న క్రూరమృగాలుగా,
కాషాయం కప్పకున్న కీచకులుగా,
నేడు రాజ్యాన్ని పాలిస్తున్నారని.

విజేతలు

\- శైలి

కాలం చెల్లుబాటు అవుతూనే ఉంటుంది
సత్యంలా...
కవిత్వం సాగుబాటు అవుతూనే ఉంటుంది
మార్మిజంలా...
నిరంకుశానికి ప్రజాస్వామ్యానికి నిరంతరం
ఘర్షణే!
అధికారం అహంకారమైనప్పుడు ఏక్షణమైనా
నిరంకుశమే!
ప్రజాసేవ బాధ్యతైనప్పుడు ప్రతిక్షణమూ
ప్రజాస్వామ్యమే!
యుద్ధాట ఆంక్షలు, బెదిరింపులు, ఒప్పందాలు
బహురూపులై లొంగదీసుకునే చారిత్రక తిరోగమనం
అభివృద్ధి జపమై తళుకుబెళుకు తొడుగులతో
కన్పించే జగన్నాటకం
కన్పించని అంతరంగ బానిసత్వం
నిత్యం మండుతున్న అగ్నిగుండం
సిసలైన స్వాభిమానమే జ్వాజ్వల్యమైన ప్రాణవాయువు
మృతవీరులు సద్దాంహుస్సేన్‌లు బెనజీర్‌లు
పరాజితులు కారెప్పుడు కారెన్నడు
పెత్తనానికి లొంగను
పెత్తనం చేయను చేయబోను
విశ్వసించే విశ్వజనీయమైన ఈ
కార్యాచరణకే యుగ నిరీక్షణ
జుగుప్సకే జుగుప్సగా అధికార దాహం
ఎక్కడైనా సొంగలారుస్తూనే ఉంటుంది

పచ్చి అవకాశవాదం నీతులు వల్లిస్తూ
ఎప్పడైనా మంచితనాన్ని బలితీసుకుంటూనే ఉంటుంది
లోపలా బయటా కాటేసే నయవంచక తంత్రం... కాసుకో!
అయినా...
ప్రజలకోసం బతికేవాళ్ళు
ఎప్పడైనా... ఎక్కడైనా... వీరులే.. విజేతలే

ఇంతకు ముందు ఎప్పుడూ లేనిస్పెషల్ ఆఫర్

ఈ అద్భుత అవకాశం 2500 మందికి మాత్రమే.

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.200/- లకే

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1		డివిజన్-2		డివిజన్-3		ఇవన్నీ
రూ.130/-	+	రూ.170/-	+	రూ.210/-	=	రూ.200/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, వతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ. 130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 210/-

4 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ
(4 ఇన్ 1 పాకెట్ సైజులో)

1. వర్డ్ పవర్	(ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్	(ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
3. వెర్బ్స్ డిక్షనరీ	(క్రియలు - వాటి రూపాలు)
4. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ	(ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ, డైరీ సైజు 12 cm X 17.5 cm లోనూ (ఆఫ్‌సెట్ మల్టీకలర్ కవర్‌తో) ఉంటాయి. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ సంవత్సరానికి క్రొత్త డైరీగా ఉపయోగించుకునే విధంగా ప్రత్యేకంగా రూపొందించబడిన డైరీ. ఈ కోర్స్ తరువాత కూడా కొన్ని కోర్సులు కలవు. వాటిని మీకు నియమిత నామ మాత్రపు ఫీజుతో పంపడం జరుగుతుంది.

కొత్త సంవత్సర కానుక



STUDENTS' ENGLISH INSTITUTE

Post Bag No. 8569,
New No. 203,(D) Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు, ఒక డైరీ మరియు 4 ఉచిత పుస్తకాలు ఇవన్నీ కలిపి కేవలం రూ. 200/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.
(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్సును పంపుటకు వీలుపడదు)

4734-122

స్పెషల్ ఆఫర్ కూపన్.

Name: ....

Address: ....

....

.... Pincode: [ ][ ][ ][ ][ ][ ]

చూద్దామా

అందమైన దేశం ఆస్ట్రేలియా



నెల్సన్స్ బే బీచ్‌లో పడవపై సముద్రంలోకి తీసుకెళ్లి డాల్ఫిన్స్ వుండే చోట ఆపుతారు. ఇక డాల్ఫిన్ చేపలు పడవ చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేస్తుంటాయి. అది మనసున ముద్రించే అపురూప సన్నివేశం. టింబర్ టౌన్ దాదాపు వంద ఎకరాల్లో వున్న ఎగ్జిబిషన్. అక్కడ 15వ శతాబ్దం నుండి మిషన్లు పరికరాలు ఆయుధాలు ఎలా పరిణామం చెందుతూ వచ్చాయో చూపబడ్డాయి. ఆర్ట్ గ్యాలరీ వుంది. అప్పటి ఫైరింజన్‌ను, కొయ్య కోత మిషన్‌ను, అచ్చుయంత్రాన్ని చూసి ఈనాడు వాడుకలో ఉన్న వాటిని చూస్తే ఆశ్చర్యం వేస్తుంది వచ్చిన మార్పును చూసి.

- అడిగోపుల వెంకటరత్నం

ఆస్ట్రేలియా తెలుగు సమితి వార్షికోత్సవం ప్రతిఏటా దీపావళి పండుగకు ముందుగా జరుగుతుంది. ఇదివరకు జరిగిన ఉత్సవాలకు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు, గొల్లపూడి మారుతీరావు, డాక్టరు వెంపటి చిన సత్యం, గాయని జానకి ఆహ్వానితులు. ఈ సంవత్సరం నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించగా అక్టోబరు 14వ తేది ఇండియా నుండి బయలుదేరాను. 15వతేదీన తెలుగు సమితి కార్యవర్గ సభ్యులు చప్పిడి మూర్తి నన్ను సాదరంగా సిడ్నీ విమానాశ్రయం నుండి నేరుగా వారింటికి తీసుకెళ్లారు. ఇల్లు ఎంత నూతనంగా కట్టుకున్నా మన వాళ్లు ఇంటి లోపల తెలుగుదనం ఉట్టిపడేలా అందంగా తీర్చిదిద్దుకుంటారని ఆ ఇంటిని చూశాక తెలిసింది. 19వతేదీన వార్షికోత్సవ సభలు సిడ్నీ టౌను హాలులో అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగు పలకరింపుల జల్లులు కురిశాయి. ఆంధ్రదేశం అక్కడ వున్నట్లు అనిపించింది. మర్నాడు ఆస్ట్రేలియాను చూడటానికి బయలుదేరాను.

ఆస్ట్రేలియాలో చైనా, కొరియా, ఇండోనేషియా, థాయ్‌లాండ్, జపాన్, గ్రీకు, ఇండియా ఇంకా అనేక దేశస్తులు వున్నారు. మొత్తం జనాభా దాదాపు 21.3 మిలియన్లు. ఆస్ట్రేలియా పూర్వీకుల్ని అబారిజినల్స్ అంటారు. వారికి చదువు తక్కువ. ఉద్యోగాలు తక్కువ. ఇంకా జనవాహినిలోకి రాలేదు. సువిశాల ఆస్ట్రేలియా వైశాల్యం 7.7 మిలియన్ చదరపు కిలోమీటర్లు. ఇందులో 600 రాష్ట్రాలు, రెండు టెరిటరీలు వున్నాయి.

మొట్టమొదట నా ప్రయాణం సిడ్నీలో మోనోరైల్లో సాగింది. సిడ్నీ నగరం వైశాల్యం 12144 చదరపు కిలోమీటర్లు. మోనో రైలు ట్రామ్‌ని తలపిస్తుంది. కాని మరింత చిన్నది సిడ్నీ నగరం నడి బొడ్డున వృత్తాకారంలో తిరుగుతూ అక్కడక్కడా ఆగుతూ వుంటుంది. నేలపై 20 అడుగుల ఎత్తులోకట్టిన ప్రత్యేకమైన పట్టాలపై భవనాల పక్కన రోడ్లపైనా వెళ్తుండగా నగరాన్ని వీక్షించడం ఒక చిత్ర అనుభూతి. సిడ్నీ నగరం జనాభా 4.2 మిలియన్లు. డార్లింగ్ హార్బర్ అనేది నగరంలో పాదచారులకు అనుగుణంగా రూపొందించిన ప్రాంతం. ఇక్కడ ప్రజాదరణ పొందిన ఎన్నో టీవీ సీరియల్స్, సినిమాలు తీయటం జరిగింది. ఇక్కడ బోటు షికార్లువున్నాయి. అక్వేరియం వైల్డ్ లైఫ్ పార్కు చూడదగ్గవి. సిడ్నీ టవరు 305 మీటర్ల ఎత్తున వుంది. దీన్ని అబ్జర్వేటరీ టవర్ అంటారు. నగర పరిసరాల్ని చుట్టూ సముద్రాన్ని చూడటానికి చక్కని అవకాశం. ప్రపంచంలో ప్రసిద్ధికెక్కిన ఒపేరాహౌస్ ఎక్కువగా ఆస్ట్రేలియాలో గ్రీటుంగు కార్డులపై ప్రచురించబడుతుంది. దీన్ని ముద్దుగా పోస్ట్ కార్డు చిత్రం అంటారు. ఇది సాంస్కృతిక వేదిక.

ఒపేరా హౌస్‌ను రాత్రి చూస్తే ఒక అందంగా పగలు చూస్తే మరో అందంగా కనిపిస్తుంది. దీన్ని డిజైన్ చేసింది డానిష్ ఆర్కిటెక్ట్. 90 సంవత్సరాల వయస్సులో 29.11.2008న మరణించాడు.

హార్బర్ బ్రిడ్జిని చాలా తెలుగు సినిమాల్లో చూశాము. ఒపేరా హౌస్‌ముందు నిలబడి హార్బర్ బ్రిడ్జిని చూస్తే మనసు పరవశిస్తుంది. బ్రిడ్జి స్టీల్‌తో ఆర్చ్ రూపంలో కట్టబడింది. ఇది సిడ్నీ నగరాన్ని నార్త్ సిడ్నీని కలపటానికి కట్టిన గొప్ప కట్టడం. దీని పొడవు 1149 మీటర్లు. దీనిపైన వాహన రాకపోకలకు ఆరులేన్ల రోడ్లు, అంతేగాక రైలుకు పాదచారులకు దార్లు వున్నాయి. దీని మొత్తం వెడల్పు 49మీటర్లు.

సిడ్నీకి 60కిలోమీటర్లు దూరంలో హెలెన్స్‌బర్గ్‌లో శ్రీ వెంకటేశ్వర దేవాలయం వుంది. ఇక్కడ తమిళ పూజారులున్నారు. బుద్ధుని రూపాలు ఐదు భంగిమల్లో ప్రతిష్టించడం జరిగింది. పెద్ద లైబ్రరీ వుంది. రీడింగు రూమువుంది. అమ్మకానికి అత్యంత ఖరీదైన చిత్రాలు వున్నాయి. వీటిని చూస్తుంటే రాజా రవివర్మ గుర్తుకు వస్తారు. స్టాన్‌వెల్ పార్కు అందమైన ప్రాంతం. అక్కడి నుండి సముదాయాన్ని వూలంగాంగ్ సిటీని చూడవచ్చు. అదో మధురానుభూతి.

సిడ్నీ ప్రయాణంలో ఫెర్రీ కీలకమైంది. కొన్ని ప్రాంతాల నుండి నగరం నడిబొడ్డుకు రావటానికి నీటిమీద చాలా తక్కువ సమయం తీసుకుంటుంది. మిల్సన్స్ పాయింటు నుండి సర్కులర్‌కీ వరకు ఫెర్రీ ప్రయాణం అద్భుతం. చుట్టూ ఎత్తైన కట్టడాల మధ్య సిడ్నీ అందాలు చూడటానికి అనువైన ప్రయాణం. హార్బర్ బ్రిడ్జి కిందగా ఒపేరా హౌస్ పక్కనుండి సర్కులర్‌కీ చేరుతుంది. కొంత కాలం టారీ అనే పల్లె ప్రాంతంలో వుండటం జరిగింది. పేరుకు పల్లెలేగాని అంతా పట్టణ వాతావరణం. టారీ చుట్టూ మ్యానింగ్ జీవనది ప్రవహిస్తుంది. మ్యానింగ్ టైమ్స్ అనే దిన పత్రిక ఇక్కడ నుంచే వెలువడుతుంది. చుట్టు పక్కల కొన్ని అందమైన బీచ్‌లు వున్నాయి. అవి హారింగ్‌టన్, క్రౌడీ హెడ్, లైట్ హౌస్, నెల్సన్స్ బే, న్యూకాజిల్, డైమండ్ హెడ్ ఫాస్టర్, పోర్ట్ మెక్వయిరీ, మాన్నింగ్ జీవననదిని చూశాక కవిత రాయాలనిపించిందంటేనే అది ఎంత అందంగా వుందో అర్థమౌతుంది.

నెల్సన్స్ బే బీచ్‌లో పడవపై సముద్రంలోకి తీసుకెళ్లి డాల్ఫిన్స్ వుండే చోట ఆపుతారు. ఇక డాల్ఫిన్ చేపలు పడవ చుట్టూ తిరుగుతూ నృత్యాలు

చేస్తుంటాయి. అది మనసున ముద్రించే అపురూప సన్నివేశం. టింబర్ టౌన్ దాదాపు వంద ఎకరాల్లో వున్న ఎగ్జిబిషన్. అక్కడ 15వ శతాబ్దం నుండి మిషన్లు పరికరాలు ఆయుధాలు ఎలా పరిణామం చెందుతూ వచ్చాయో చూపబడ్డాయి. ఆర్ట్ గ్యాలరీ వుంది. అప్పటి ఫైరింజన్‌ను, కొయ్య కోత మిషన్‌ను, అచ్చుయంత్రాన్ని చూసి ఈనాడు వాడకంలో ఉన్న వాటిని చూస్తే ఆశ్చర్యం వేస్తుంది వచ్చిన మార్పును చూసి.

ఆస్ట్రేలియాలో ముఖ్యంగా చూడవలసినవి నాలుగు పట్టణాలు. సిడ్నీ, మెల్‌బోర్న్, కాన్‌బెర్రా, బ్రిస్‌బేన్ సిడ్నీ తరువాత అతిపెద్ద జనాదరణ కలది మెల్‌బోర్న్. ఈ నగరం నాలుగు మిలియన్ల జనాభా కలిగి వుంది. ఇక్కడ ట్రాములలో కూడిన రోడ్లు చాలా విశాలంగా వుంటాయి. గ్రీకు దేశం నుండి వలసవచ్చిన వారి సంఖ్య దాదాపు మూడు లక్షలు. గ్రీకు దేశం బయట గ్రీకు దేశస్తులు అధికంగా వుండే ప్రదేశం మెల్‌బోర్న్. విక్టోరియన్ మరియు కొంటెంపరరీ ఆర్కిటెక్చర్ సమ్మిళితం మెల్‌బోర్న్ నగరం. బ్రైటన్ బీచ్, చాడ్‌స్టన్, షాపింగ్ కాంప్లెక్స్, యురేఖా టవర్, పెంగ్విన్ పెరేడ్ చూడాల్సిన ప్రదేశాలు.

300 మీటర్లు ఎత్తుగల యురేఖా టవర్ మెల్ బోర్న్‌లోని సౌత్ బాంకులో వుంది. అందులో స్కైడెక్ 88వ అంతస్తులో 285 మీటర్ల ఎత్తులో వుంది. అందులోంచి ది ఎడ్జి అనే గ్లాసు బ్లాకు టవర్ బయటకు వచ్చి గాలిలో నిల్చొని వున్నామన్న అనుభూతి కలిగిస్తుంది. భయంతో యాత్రికుల చేతులు బాక్సు రెయిలింగును బిగిసి పట్టుకుంటాయి.

పెంగ్విన్ పెరేడ్ ఫిలిప్ ఐలాండులో వుంది. ఈ ద్వీపాన్ని మెల్‌బోర్న్‌ను కలుపుతూ వరదగుడి ఆకారంలో వంతెన వుంది. రోజంతా సముద్రంలో వున్న పెంగ్విన్ పక్షులు సాయంత్రానికి వొడ్డుకు వస్తాయి. ముందుగా ఒక పెంగ్విన్ వొడ్డుకు వస్తుంది. కాసేపు పరిసరాల్ని గమనించి లోనికి వెళ్తుంది. ఇక పెంగ్విన్ పక్షులు దాని వెంట సైనికుల్లా బారులు తీరి వరుస తప్పకుండా వేల కొలది వొడ్డుకు వచ్చి గుట్టల్లో గూళ్లల్లో వొదిగిపోతాయి. ఈ సన్నివేశం చూడటానికి దేశ దేశాల యాత్రికులు రోజూ వందల సంఖ్యలో అక్కడకు వస్తారు. చలి చురకత్తిలా శరీరాన్ని కోస్తుంది. కాన్‌బెర్రా ఆస్ట్రేలియా రాజధాని. రాజధానిగా సిడ్నీని వుంచాలా మెల్‌బోర్న్‌ను వుంచాలా అనే నిర్ణయంలో ఏకాభిప్రాయంలేక భిన్న స్వరాలు బైటపడ్డాక కాన్‌బెర్రా నగరం నిర్మితమైంది. ఇది నిపుణుల యోచనతో కట్టింది. ఇక్కడ పార్లమెంటు భవనం, వార్‌మెమోరియల్ ఆకట్టుకుంటాయి.

ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే పార్లమెంటును భూమి లోపల కట్టారు. పార్లమెంటు పైభాగం నేలకు సమానంగా వుంటుంది. పార్లమెంటు సభ్యులు కూడా ప్రజలకు సేవకులే. 'ప్రజల కంటే పైభాగాన వుండరు' అని చెప్పడానికి పార్లమెంటు నేల కింద కట్టబడిందని చెప్పారు. పార్లమెంటు భవనంలో ప్రవేశించిన యాత్రికులు ప్రతిదీ నిశితంగా చూడవచ్చు. గైడ్లు వెంట వుండి అన్ని విషయాలు విపులంగా చెబుతారు.

పార్లమెంటు భవనానికి ఎదురుగా వార్‌మెమోరియల్ భవనం వుంది. కామన్ వెల్త్ ఆఫ్ ఆస్ట్రేలియా సైనికులు మరియు బలపరిచిన ఆర్గనైజేషన్స్ పోరాడుతూ మరణించిన సైనికుల కోసం కట్టబడిన మెమోరియల్ ఇది. మొదటి ప్రపంచ యుద్ధం, రెండో ప్రపంచ యుద్ధంలో వాడిన వివిధ వస్తువులు, ఆయుధాలు, విమానాలు, పడవలు, మరెన్నో అక్కడ

ఒపేరా హౌస్


డార్లింగ్ హార్బర్ వద్ద రచయిత

ప్రదర్శించబడి వున్నాయి. లోనికి వెళ్తూ మొదట్లో బురదలో ఆలోచిస్తూ కూర్చుని వున్న సైనికుణ్ణి చూసి 'అయ్యో ఇదేమిటి?' ఈ బురదలో కూర్చుని వున్నాడని భ్రాంతి చెంది తమాయించుకున్నాక 'ఓహో! ఇది నిర్జీవం కదా' అని అనిపించినా నిజ నిర్ధారణ కోసం వేళ్ళతో స్పృశించాలనిపిస్తుంది. అయితే నియమనిబంధనలు వొప్పుకోవు. ఇది మైనంతో చేసిన అద్భుత కళా ప్రదర్శన. ఇలాంటివి వివిధ రకాలు చాలా వున్నాయి.

అత్యంత జనాభాకల మూడవ నగరం బ్రిస్‌బేన్. ఇది క్వీన్స్ లాండ్ స్టేట్ కాపిటల్. ఇక్కడకు 100 కిలోమీటర్ల దూరంలో వున్న గోల్డు కోస్టు బీచ్ ప్రసిద్ధ పర్యాటక ప్రదేశం. రోడ్లు బెల్జియం అద్దాల్లా వుంటాయి. ఎక్కువగా ట్రాఫిక్ వుండే చోట వెళ్ళటానికి నాలుగు లేన్లు రావటానికి నాలుగు లేన్లు వుంటాయి. వాహనాలు వెళ్తున్నప్పుడు ఆటోమేటిగ్గా టోల్‌గేట్ ఫీ ఖజానాకు జమ అవుతూ వుంటుంది. అత్యంత గరిష్ట వేగం 110 కిలోమీటర్లు. దారి పొడవునా స్పీడు కెమెరాలు అమర్చివుంటాయి. అక్కడక్కడా పోలీసులు పర్యవేక్షిస్తూ వుంటారు. పోలీసులు వాడే కార్లు ప్రయాణీకుల కార్లలాగే వుంటాయి. పోలీసుముద్రలు వుండవు. అక్కడ పైన్ చెట్లు సరళరేఖల్లా అరవై డెబ్బై అడుగుల ఎత్తువుంటాయి. వాటిని ఎలక్ట్రిక్ స్తంభాలుగా వాడతారు.

నా ఆస్ట్రేలియా పర్యటన నవంబరు 15తో ముగిసింది. మొత్తంమీద ఆస్ట్రేలియా అందమైన దేశం. అందంగా వుంచేందుకు ప్రభుత్వం చేసే కృషి అభినందనీయం.

నవ్వుల్ - పువ్వుల్

అంత స్పీడా

(నవ దంపతులిద్దరు కారులో వెళుతున్నారు)

భార్య: ఏమండీ! మరీ అంత స్పీడొద్దండీ. నాకు మలుపులు తిరిగేదగ్గర భయమేస్తోంది.

భర్త: నాకూ భయమేనే. కావాలంటే నువ్వు కూడా నాలా కళ్లు మూసుకో. భయం గియం పారిపోతుంది.

ఏం జరుగుతుంది?

ఒక కుక్క మరో కుక్కతో లొడలొడా కబుర్లు చెప్తోందనుకోండి. ఆ విషయం మనకెలా తెలుస్తుంది?

ఎలాగంటే దాని నాలుక తోక కంటే వేగంగా కదులుతుంది కాబట్టి.

ఆరోగ్యం

కత్తిగాటు లేకుండానే క్యాన్సర్ చికిత్స



డా॥ సిహెచ్. మోహనవంశీ
సర్జికల్ ఆంకాలజిస్ట్,
ఇండో-అమెరికా
క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్,
హైదరాబాద్.
ఫోన్ : 9848011421



క్యాన్సర్ వచ్చిందంటే మరణానికి చేరువైనట్టే అని అపోహ ఉండేది. కానీ నేడు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పుల వల్ల క్యాన్సర్‌ను నయం చేసే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంది. ఆపరేషన్ చేసి క్యాన్సర్ కణితిని తొలగించే పద్ధతి ఒకప్పుడు. నేడు లేజర్ చికిత్స వల్ల ఒంటిపై కత్తిగాటు పెట్టకుండా, రక్తం కారకుండా చేసే శస్త్ర చికిత్స అందుబాటులో వచ్చింది. ఆ వివరాలు ఈ వారం మీకోసం.

ఇంతకు ముందులా రొమ్ము క్యాన్సర్‌ను గుర్తిస్తే రొమ్మును తొలగించకుండా చికిత్స చేయడానికి వీలుంది. రొమ్ములో ఏర్పడిన గడ్డను, గడ్డ చుట్టూ ఉన్న కొంత భాగాన్ని, ఇది వ్యాపించకుండా చంకలోని లింఫ్‌గ్రంథులను తొలగించడం ద్వారా క్యాన్సర్‌ను నయం చేయవచ్చు. తరువాత అవసరమైతే రేడియోథెరపీ, కీమోథెరపీతో పూర్తిగా నివారించొచ్చు. కీమోథెరపీ వల్ల చాలా రకాల దుష్ప్రభావాలు కలుగుతాయి. సాధారణ కణాలు దెబ్బతినడం, జుట్టు రాలటం, విరేచనాలవడం, ఆకలి తగ్గడం, తెల్ల రక్తకణాల సంఖ్య తగ్గడం జరుగుతాయి. ఈ దుష్ప్రభావాలను నివారించడానికి మోనోక్లోనల్ యాంటిబాడీస్ అందుబాటులో ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కణాలను మాత్రమే లక్ష్యం చేసుకుని పనిచేస్తాయి, కాబట్టి వీటి వల్ల ఎలాంటి దుష్ప్రభావాలూ ఉండవు.

సెంటినల్ నోడ్ బయాప్సీ

రొమ్ములో క్యాన్సర్ ఇతర భాగాలకు వ్యాప్తి చెందేందుకు లింఫ్‌గ్రంథులు దోహదం చేస్తాయనుకుంటేనే ఇది చేయాలి. గామా డిటెక్షన్ సిస్టమ్ ద్వారా వీటిని తొలగించవచ్చు.

మామోసైట్

ఇంతకు ముందు రొమ్ము క్యాన్సర్ చికిత్సలో రేడియేషన్‌ను ఉపయోగిస్తే రోగి దాదాపు 30 రోజులు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చేది. కానీ మామోసైట్ అనే పద్ధతి ద్వారా ఆరు రోజుల్లోనే చికిత్స పూర్తవుతుంది.

మెమోటోమ్ బ్రెస్ట్ బయాప్సీ

40 నుంచి 50 ఏళ్లలోపు చాలా మందిలో రొమ్ము క్యాన్సర్ వచ్చినప్పుడు మోమోగ్రఫీ చేస్తారు. ఈ పరీక్షలో రొమ్ము మధ్య చిన్న గడ్డ కనిపిస్తుంది. ఇది క్యాన్సరా కాదా అనే అనుమానం తొలుస్తుంటుంది. ఇంతకు ముందు దీన్ని గుర్తించడానికి తెరిచేవారు. మెమోటోమ్ బ్రెస్ట్ బయాప్సీ వల్ల ఎలాంటి ఆపరేషన్ లేకుండా రొమ్ము మధ్యలోని గడ్డను తీసి బయాప్సీ చేయడానికి అవకాశముంది. దీంతో క్యాన్సన్‌ను నిర్ధారించడం సులభమవుతుంది.

బ్రెస్ట్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ

రొమ్ములో క్యాన్సర్ గడ్డ పెద్దగా ఉంటే రొమ్ము భాగాన్ని తొలగించేవారు. కాని ఇప్పుడు రొమ్మును పునఃనిర్మాణం చేసే సదుపాయం అందుబాటులో ఉంది. శరీరంలో నిరుపయోగంగా ఉన్న కండరాలను (రెక్టస్ అబ్డామినస్) తీసి మళ్లీ రొమ్మును అదే పరిమాణంలో పునఃనిర్మించొచ్చు.

జన్యు సంబంధ క్యాన్సర్లు

పది నుంచి పదిహేను శాతం క్యాన్సర్లు జన్యుపరమైన కారణాల వల్ల వస్తున్నాయని గుర్తించారు. బిఆర్‌సిఎ-1, బిఆర్‌సిఎ-2 జీన్స్‌లో వచ్చే మ్యూటేషన్ల వల్ల క్యాన్సర్ వస్తుంది. ఇంట్లో ఒకరికి క్యాన్సర్ వుంటే మిగతా వారి జీన్స్ మ్యూటేషన్ పరిశీలిస్తే క్యాన్సర్ వస్తుందో రాదో తెలుసుకోవచ్చు. ముందుగానే గుర్తించి నివారించే వీలుంది.

గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్

గ్రామీణ ప్రాంతాల్లో అపరిశుభ్రమైన పరిస్థితులు నెలకొనడం వల్ల వైరస్ తొందరగా వ్యాప్తి చెందడంతో మహిళలు ఎక్కువగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారినపడుతున్నారు. హ్యూమన్ పాపిలోమ వైరస్ వల్ల ఈ క్యాన్సర్ వస్తుంది. క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ ఇటీవలే అందుబాటులోకి వచ్చింది. వైరస్ వ్యాపించకుండా పన్నెండు నుంచి పద్నాలుగు ఏళ్ల వయసులో బాలికలు వ్యాక్సిన్ తీసుకుంటే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాదు. దీన్ని ఎలా తీసుకోవాలంటే ఉదాహరణకు ఫిబ్రవరి 1న తీసుకుంటే మళ్లీ మార్చి 1న తీసుకోవాలి. తరువాత జులై 1న తీసుకోవాలి. ఈ క్యాన్సర్ రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. 70 శాతం వైరల్ ఇన్‌ఫెక్షన్ వల్ల, 30 శాతం జన్యుపరమైనవి కావొచ్చు. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే రేడియేషన్ ద్వారా చికిత్స చేయడం సులభమవుతుంది. చివరి దశలో గుర్తించడం ఆలస్యమైన కొద్దీ నయం అయ్యే అవకాశం తక్కువ. ఈ వ్యాక్సిన్ ఈ మధ్యే మన రాష్ట్రంలో అందుబాటులోనే వుంది. అయితే వ్యాక్సిన్ ఖర్చు ఎక్కువే !

లేజర్ చికిత్స

లేజర్ సర్జరీ వల్ల పురుషాంగం మీద క్యాన్సర్ గడ్డ, నాలుక మీద క్యాన్సర్ కణితి.. ఇలాంటి సున్నితమైన భాగాల్లో క్యాన్సర్ గడ్డలు పెరుగుతున్నప్పుడు వాటిని ఖచ్చితంగా తొలగించాల్సి వస్తుంది. క్యాన్సర్ వచ్చిన భాగాన్ని తొలగించేప్పుడు పక్కనున్న కణజాలం దెబ్బతినకుండా ఉండాలి. లేజర్ సర్జరీ ద్వారా క్యాన్సర్ ఉన్న భాగాన్ని మాత్రమే తొలగించవచ్చు. దీని వల్ల గాయాలుండవు. చీము పట్టడడం వంటి ఇన్‌ఫెక్షన్లు చాలా తక్కువ. రక్తస్రసరణ చాలా ఎక్కువగా ఉండే నాలుక మీద కోతబెడితే రక్తాన్ని ఆపడం చాలా కష్టం. లేజర్‌తో అయితే ఎలాంటి రక్తస్రావమూ లేకుండా ఖచ్చితంగా ఎంత ముక్క తొలగించాలో అంతే తొలగించవచ్చు. పక్క కణజాలం ఏ మాత్రం దెబ్బతినదు. సున్నిత అవయవాల (మహిళల్లో గర్భాశయ ముఖద్వారం, పురుషాంగం) మీద క్యాన్సర్ కణజాలాన్ని తొలగించేందుకు కెటిపి, ఎన్‌డియాగ్ లేజర్ పద్ధతి అద్భుతంగా ఉపయోగపడుతుంది. నాలుక, స్వరతంత్రులు, స్వరపేటిక మీద వచ్చే క్యాన్సర్ గడ్డలు, కణుతులు, బుడిపెలి వంటివన్నీ లేజర్లతో చాలా తేలికగా, సున్నితంగా తొలగించవచ్చు. ఊపిరితిత్తుల్లో క్యాన్సర్ భాగాన్ని, మూత్రాశయంలో క్యాన్సర్ గడ్డలను లేజర్లతో తీసేయవచ్చు. అన్నవాహిక, వాయునాళాల్లో క్యాన్సర్ కణుతులు పెరిగి అన్నం తినడానికి, గాలి పీల్చడానికి అడ్డుగా తయారైనప్పుడు లేజర్లతో వాటిని మాడ్చేయవచ్చు. అవసరమైతే కొన్ని సార్లు పూర్తిగా తొలగించవచ్చు. పెద్దపేగుల్లో ఏర్పడిన పిలకలు తర్వాత క్యాన్సర్ గడ్డలుగా మారుతాయి. వీటి మూలాలనూ తీసేయవచ్చు.

ప్రత్యేకత

సర్జరీ కాకుండా లేజర్‌తో చికిత్స చేస్తే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. రక్తస్రావం చాలా కొద్దిగానే ఉంటుంది. నొప్పి ఉండదు. లింఫ్ నాళాల వద్ద వాపు రాదు. క్యాన్సర్ కణాలు అక్కడి నుంచి ఇతర అవయవాలకు వ్యాపించే ముప్పు తగ్గుతుంది. శరీరంలోని ఏ అవయవం దగ్గరికైనా లేజర్ కిరణాలను పంపే వీలుంది. లోపలి కణితిని తొలగించేందుకు పై చర్మాన్ని, కండను కోయాల్సిన అవసరం ఉండదు. లేజర్‌తో కోసిన చోట గాయాలు, పుండ్లు ఉండవు. స్రావాలు తక్కువ. కోత పెట్టిన చోట తప్పించి పక్క కణజాలం దెబ్బతినదు. కాబట్టి ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం తక్కువ. చాలా రోజులు ఆసుపత్రిలో ఉండాల్సిన అవసరం లేదు.

✠







ఓ మంచి పుస్తకం

- తెర

భాషల ప్రాచీన హోదా వివాదం తలెత్తిన తర్వాత తమిళం గురించి ఇటీవల కాలంలో చాలా చర్చ నడిచింది. మొదట తమిళానికి మాత్రమే ఆ హోదానిచ్చి తర్వాత చాలా ఆలస్యంగా తెలుగు, కన్నడాలకు కూడా కల్పించారు. ఇప్పటికీ మళయాలం ఒక్కటే ఆ హోదా లేకుండా మిగిలిపోయింది. అన్ని భారతీయ భాషల సర్వతోముఖ వికాసానికి కృషి చేసే బదులు ఈ విధంగా నిష్కారణ వివాదాలు సృష్టించడం కేంద్ర పాలక వర్గాల రాజకీయ కౌటిల్యంలో భాగమేననుకోవాలి. అయితే వాటితో నిమిత్తం లేకుండా సుహృద్భావాన్ని కాపాడుకోవలసిన బాధ్యత భాషాభిమానులపై వుంటుంది. ఎందుకంటే దక్షిణాన నాలుగు రాష్ట్రాలలో వున్న తమిళ తెలుగు కన్నడ మళయాల భాషలు తోబుట్టువుల వంటివి తప్ప ప్రత్యర్థులు కావు. ఈ భాషల మధ్య, సాహిత్యాల మధ్య అనేక సారూప్యతలు, సామ్యాలు వున్నాయి. గత కొన్నేళ్లగా ప్రపంచంలో వివిధ భాషల సాహిత్యాల మధ్య తులనాత్మక అధ్యయనం జరుగుతున్నది. దీన్నే ఇంగ్లీషులో 'కంపారిటివ్ స్టడీ' అంటున్నారు. వాస్తవంలో చెప్పాలంటే పోల్చి చూడటం. ఈ క్రమంలో వాటిని బేరీజు వేయడం జరుగుతుంది గనక తులనాత్మక పరిశీలన అన్న మాట వాడుకలోకి వచ్చింది. ఆ విధంగా తెలుగు, తమిళ, మళయాల భాషా సాహిత్యాల తులనాత్మక అధ్యయనం జరిపిన పరిశోధకుడు డా.చల్లా రాధాకృష్ణశర్మ.



దక్షిణాది భాషా, సాహిత్య వీక్షణం

1952లో 'తమిళ పంచ కావ్యకథలు' పేరుతో ఆయన రచించిన పుస్తకం మదరాసు విశ్వవిద్యాలయం పాఠ్యగ్రంథమైంది. ఆ గౌరవం దక్కిన తొలి తెలుగు పుస్తకం కూడా అదే. ఆయనే 196లో తెలుగు తమిళ రామాయణాలను పరిశీలించి పలు వ్యాసాలు రాశారు. తర్వాత మళయాలానికి సంబంధించి కూడా పరిశీలన జరిపారు. ఇవన్నీ కలిపి 1993లో 'తులనాత్మక సాహిత్యం' అన్న పుస్తకం ప్రచురించారు. ఇప్పటి చర్చ నేపథ్యంలో దీనికి ప్రత్యేక ప్రాధాన్యత కలుగుతున్నది. అయితే తర్వాతి కాలంలో ఉభయ భాషలపై జరిగిన పరిశోధనల వల్ల అప్పటి కొన్ని అభిప్రాయాలలో మార్పు వుంటే వుండవచ్చు.కాని మౌలికంగా ఆ రెంటి మధ్య సామ్యంపై ఆయన రాసిన లోతైన విషయాలు ఇప్పటికీ ఆసక్తి గొల్పేవే.

'తెలుగు తమిళములు' అన్న మొదటి అధ్యాయంలో రచయిత ఈ రెండు భాషల పుట్టుపూర్వోత్తరాలను పొందుపర్చారు.వాటి వాటి గొప్పతనాల గురించి ఉభయ భాషా వేత్తల భావాలను కూడా ఇచ్చారు. తెలుగు మరింత మధురమైన భాష అనీ, తమిళం మరింత ప్రాచీనమైన భాష అని అప్పట్లో ఆయన భావించారు. తెలుగు సున్నాలతో అంతమయ్యే అజంతం కావడం వల్లనే ఈ మాధుర్యం అబ్బిందన్నారు. తమిళంలో అతి ప్రాచీనమైన తొల్కాప్పియం భాషా లక్షణ గ్రంథం. ఇందులో 1628 సూత్రాలున్నాయట. ఈ కావ్యం విశేషాలను రేఖామాత్రంగా పరిచయం చేశారు. అలాగే కొత్త పదాలను కూడా కలుపుకోవచ్చని అనుమతించడం వల్ల తమిళానికి కలిగిన ప్రయోజనాన్ని చెప్పారు.

రెండవ అధ్యాయంలో ప్రాచీన తెలుగు తమిళ సాహిత్యాలలో సమానాంశాలు ప్రస్తావించారు. ఇవి భావాలకు సంబంధించినవే గాక పదాలకు సంబంధించినవి కూడా. ఉదాహరణకు తెలుగు కావ్యాలలో ఒకప్పుడు కనిపించిన దేశ్య పదాలు తర్వాత అదృశ్యమైనా తమిళంలో అలాగే వున్నాయి. ఉదాహరణకు అంజు(భయపడు) కిట్టు(సమీపించు) వంటి పదాలు తమిళంలో సజీవంగా వున్నాయి. వాన, ఆవు, చాల, చెప్పు(ట) వంటి ప్రసిద్ధమైన తెలుగుపదాలు తమిళంలో వాడుకలో లేవు. ఇలాంటివి ఎటు నుంచి ఎటు వెళ్లాయో చెప్పడం కష్టమంటారు రచయిత.కోమట్టి, కోసరం, నయ్‌నా, సిన్న, ఉప్పుసం, సోమారి, మాదిరి,సాగసు, తప్పు, బొమ్మలాట, ఎచ్చరిక వంటి మాటలు కొద్దిపాటి తేడాతో ఉభయ భాషల్లోనూ

తెలుగు కావ్యాలలో ఒకప్పుడు కనిపించిన దేశ్య పదాలు తర్వాత అదృశ్యమైనా తమిళంలో అలాగే వున్నాయి. ఉదాహరణకు అంజు(భయపడు) కిట్టు(సమీపించు) వంటి పదాలు తమిళంలో సజీవంగా వున్నాయి. వాన, ఆవు, చాల, చెప్పు(ట) వంటి ప్రసిద్ధమైన తెలుగుపదాలు తమిళంలో వాడుకలో లేవు. ఇలాంటివి ఎటు నుంచి ఎటు వెళ్లాయో చెప్పడం కష్టమంటారు రచయిత.కోమట్టి, కోసరం, నయ్‌నా, సిన్న, ఉప్పుసం, సోమారి, మాదిరి,సొగసు, తప్పు, బొమ్మలాట, ఎచ్చరిక వంటి మాటలు కొద్దిపాటి తేడాతో ఉభయ భాషల్లోనూ వాడుకలో వున్నాయి. ఇవే గాక ఉభయ భాషల భక్తి సాహిత్యంలో కథాంశాలు, వర్ణనలు కూడా దగ్గర దగ్గరగా నడిచాయి. శైవ వైష్ణవ భక్తి సాహిత్యాలలో అలాటివి కోకొల్లలు. కృష్ణ దేవరాయలు తమిళులు ఆరాధించే ఆండాళ్(గోదాదేవి) కథనే ఆయన ఆముక్తమాల్యదగా రాశారు. తమిళ కావ్యాలలో నాయకా నాయికలు బ్రాహ్మణేతరులై వుండటం మొదటినుంచి కనిపిస్తుంది. వాటి ద్వారా ఆనాటి సంఘ జీవనానికి సంబంధించిన అనేక విశేషాలు తెలుసుకోవచ్చు. కాని తెలుగు ప్రబంధాలలో ఆ అవకాశం చాలా తక్కువ.

వాడుకలో వున్నాయి. ఇవే గాక ఉభయ భాషల భక్తి సాహిత్యంలో కథాంశాలు, వర్ణనలు కూడా దగ్గర దగ్గరగా నడిచాయి. శైవ వైష్ణవ భక్తి సాహిత్యాలలో అలాటివి కోకొల్లలు. కృష్ణ దేవరాయలు తమిళులు ఆరాధించే ఆండాళ్(గోదాదేవి) కథనే ఆయన ఆముక్తమాల్యదగా రాశారు. తమిళ కావ్యాలలో నాయికా నాయికలు బ్రాహ్మణేతరులై వుండటం మొదటినుంచి కనిపిస్తుంది. వాటి ద్వారా ఆనాటి సంఘ జీవనానికి సంబంధించిన అనేక విశేషాలు తెలుసుకోవచ్చు. కాని తెలుగు ప్రబంధాలలో ఆ అవకాశం చాలా తక్కువ.

మూడవ అధ్యాయంలో ఉభయ భాషల భక్తి సాహిత్యాల పరిశీలన చేశారు. కుల తేడాల కన్నా భక్తి ముఖ్యమని చెప్పిన ఆ సాహిత్యంలో నమ్మాళ్వారు రాసిన భావమే ఇంచుమించుగా పోతన భాగవతంలోనూ కనిపిస్తుంది. తిరుమంగై ఆళ్వారు రాసిన భావమే అన్నమయ్య పద కవితలోనూ జాలు వారింది. ఈ ఉదాహరణలన్నీ సాహిత్యానికి సమాజానికి మధ్య అవినాభావ సంబంధాన్ని తెలియజేస్తాయి. అంటే ఒకే విధమైన చారిత్రిక నేపథ్యం వున్నప్పుడు వేర్వేరు చోట్ల ఒకే సాహిత్య సృజన సాధ్యమేనన్నది ఇక్కడ సారాంశం.

నాల్గవ అధ్యాయం ప్రసిద్ధమైన తిరుక్కురళ్ మీద కవితల పరామర్శ. కేవలం రెండే చరణాలలో గొప్ప నీతిని సుబోధకంగా ప్రబోధించిన ప్రతిభావంతుడు కురళ్. ఒక విధంగా ఇది మూడు వాక్యాలతో ఒకే మకుటంతో సాగే మన శతకాలకు దగ్గరగా వుండే ప్రక్రియ. తిరు కురళ్ అనేక గొప్ప జీవిత సత్యాలను ఇందులో సాక్షాత్కరింపచేశారు. వాటిలో కొన్ని సొగసైన భావాలు వేమనలో, సుమతిలో మనకు కనిపించడం విశేషం. ఉదాహరణకు తిరు కురళ్ కుమారుడిని కన్నప్పటికంటే అతను ప్రముఖుడని విన్నప్పుడు తల్లికి ఎక్కువ సంతోషం కలుగుతుందంటాడు. దీనికి 'పుత్రోత్సాహము తండ్రికి' అన్న సుమతి పద్యానికి పోలిక ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పిసినారి స్వభావం గురించి వేమన రాసిన పద్యాలను స్ఫురణకు తెచ్చే భావాలెన్నో తిరుక్కురళ్‌లో తొంగిచూస్తాయి. 'వినదగు నెవ్వరు చెప్పిన' అన్న పద్యాన్ని పోలింది కూడా వుంది. భారతంలో సుప్రసిద్ధమైన పద్యం 'ఒరులేయవి నొనరించిన...' ఇతరులు ఏం చేస్తే మనకు కష్టం కలుగుతుందో అవే మనం ఇతరులకు చేయకూడదని చెప్పేది కూడా వుంది. 'తన కోపమే తన శత్రువు, చంపదగిన యట్టి శత్రువు తన చేతచిక్కెనేని' వంటి పద్యాలను పోలినవీ వున్నాయి. ఇవన్నీ తెలుసుకోవడం చాలా ఆసక్తిగా వుంటుంది. తర్వాతి అధ్యాయంలో ఆయన ప్రత్యేకించి శైవానికి సంబంధించి ఉభయ ప్రాంతాల(దేశాల) విశేషాలు ఇచ్చారు. తర్వాత పాల్కురికి సోమన-మాణిక్యవాచకర్, పెరియపురాణం- బసవపురాణం అనే రెండు అధ్యాయాలలో కవుల పరంగానూ, కావ్యాల పరంగానూ తులనాత్మక పరిశీలన చేశారు.

'తమిళాంధ్ర నవ్య కవిత్వములు' అన్న ఎనిమిదో అధ్యాయంలో ఆధునిక కవిత్వ ప్రస్థానం చూస్తాం. తెలుగులో గురజాడ, తమిళంలో సుబ్రహ్మణ్య భారతి తమ రచనలలో మానవుడికి మానవతకు అక్షరాభిషేకం చేసిన తీరును సోదాహరణంగా చెప్పారు. తర్వాతి దశలో తమిళంలో భారతి దాసన్, తెలుగులో శ్రీశ్రీ కవిత్వాల గమనం ఒకే కోవలో వుంటుంది. అలాగు సుబ్రహ్మణ్య భారతికి కందుకూరి వీరేశలింగం జీవిత సాహిత్యాలలో పోలికలు తేడాలు చెప్పేది తొమ్మిదో అధ్యాయం. గరిమెళ్ల సత్యనారాయణ-భారతీ దాసన్‌ల జీవిత సాహిత్యాలను తదుపరి అధ్యాయంలో పరిచయం చేశారు. ఇవన్నీ వారి విషయాలకే పరిమితం కాకుండా ఉభయ భాషా సంస్కృతులలోకి తీసుకెళతాయి. తర్వాతి రెండు అధ్యాయాలలో తెలుగు, మళయాల భాషల పరిశీలన, తమిళ మళయాళ రామాయణాల పరిశీలన చూస్తాం. ఆ తర్వాత తెలుగు తమిళ సంస్కృతుల ప్రస్తావన చేశారు. ఉభయ ప్రాంతాల పండుగలు, ఆచారాలను వుల్లేఖించారు. ఆఖరుగా ప్రపంచంలో తులనాత్మక సాహిత్య ప్రక్రియ ఎలా పెంపొందిందో దాని తీరుతెన్నులేమిటో వివరించారు. ఆనాటికి ఈ ప్రక్రియలో వెలువడిన సిద్ధాంత గ్రంథాల జాబితా కూడా ఇచ్చారు.

కొసమెరుపుగా అవీ ఇవీ అంటూ ఇచ్చిన భాగాలు మరింత బాగున్నాయి. గురజాడ కన్నా బాగా ముందుగానే దేశమంటే మట్టికాదు మనుషులని చెప్పిన ప్రాచీన తమిళ కవయిత్రిని ప్రస్తావించారు. ఉభయ భాషలలో ఉచ్చారణను బట్టి దారి తప్పించే పదాలను ఇచ్చారు. పాలం అన్న తెలుగు మాట, పులం అన్న తమిళ మాట అర్థం ఒకటే. కాని తమిళంలో అడవరు అనే మాటకు పురుషులు అని అర్థం!

పండితులు పరిశోధకుల మాట ఎలా వున్నా బహు భాషా పరిచయం గాని, బహు గ్రంథ పఠనావకాశం గాని లేని అక్షర ప్రియులకు ఈ పుస్తకం మంచి కానుకే అవుతుంది. చాలా విషయాలు తెలుసుకున్నామన్న అనుభూతి కలిగిస్తుంది. ఇప్పటి వాద వివాదాలను సంయమనంతో చూడగల సమతుల్యతా, ఇస్తుంది.









గుర్తించండి చూద్దాం

పిల్లలూ...! ఇక్కడున్న బాక్సులో బోలెడన్ని అక్షరాలు ఉన్నాయి. చూశారుగా. వీటిలో అడ్డంగా, నిలువుగా కంప్యూటర్‌కు సంబంధించిన కొన్ని పదాలు ఉన్నాయి. అవి ఏంటో వెతికి పట్టుకొని సున్నా చుట్టండి చూద్దాం.

D	L	A	N	O	I	T	I	D	N	O	C	K	E	Z	P	Y	E
R	A	A	F	U	P	U	K	C	A	B	A	B	Y	T	E	D	N
A	N	I	P	R	O	C	E	S	S	L	D	U	Y	R	T	Z	O
O	G	C	L	E	A	T	B	L	A	L	L	A	M	E	T	K	I
B	I	M	O	T	H	E	R	B	O	A	R	D	T	H	E	C	T
Y	S	E	S	U	O	N	O	R	H	C	N	Y	S	A	K	A	C
E	M	T	E	P	D	I	W	E	E	R	O	T	Y	G	S	B	N
K	O	H	S	M	U	A	S	M	A	L	Y	T	E	E	I	L	U
A	D	O	U	O	A	C	E	R	O	T	I	N	O	M	D	L	F
M	E	D	O	C	B	E	R	O	C	B	O	F	R	R	E	A	Z
O	M	E	M	O	R	Y	P	D	A	E	R	H	T	A	P	C	J

జవాబు: ASYNCHRONOUS, BACKUP, BAUD, BIT, BROWSER, BYTE, CALLBACK, CODE, COMPUTER, CONDITIONAL, CORE, CPU, CRAY, DATA, DISKETTE, ENIAC, FILE, FUNCTION, IDE, KEY-BOARD, LOOP, MEGAHERTZ, MEMORY, METHOD, MODEM, MONITOR, MOTHERBOARD, MOUSE, NANO, NET, PATH, PROCESS, PROTOCOL, SIGNAL, STACK, THREAD.



4తో 5 ఎలా?

పిడుగులూ... మీరు చాలా తెలివైన వాళ్లు! అందుకే మీకు ఒక చిన్న పరీక్ష అదేంటంటే అగ్గిపుల్లలతో చేసిన ఒక పెద్ద చతురస్రంలో మరో నాలుగు చిన్న చతురస్రాలు ఉన్నాయి కదూ... అయితే మీరు రెండు అగ్గిపుల్లల్ని మాత్రమే కదిలించి ఐదు చతురస్రాలను తయారు చేయాలి. చేస్తారు కదూ...



జవాబు:



ఫ్రెండ్స్... పక్కన కనిపిస్తున్న చిన్న చిన్న పేపర్ ముక్కలను చూడండి ఎలా చిందర వందరగా పడున్నాయో! మీరు వీటిని 'హెచ్' ఆకారంలో అతికించాలి. మరి ఎవరు త్వరగా అతికించేస్తారో... చూద్దామా.

అతికించేస్తారా...

మంట

ఒక విమానం, రాకెట్ మాట్లాడుకుంటున్నాయి.

విమానం: అన్నా! నువ్వు అంత తొందరగా పైకి ఎలా వెళ్లగలుగుతున్నావు?

రాకెట్: కింద మంట పెడితే నువ్వు కూడా నాకన్నా తొందరగా పైకి వెళ్లగలవు.

- సత్య ప్రభాకర్, 8వ తరగతి, ఘంటసాల, కృష్ణాజిల్లా.

జోక్స్.... జోక్స్

బాగా కన్పించాలని

తండ్రి: నిద్రపోయేటప్పుడు కూడా కళ్లజోడు ఎందుకురా! తీసేయొచ్చుగా.

పిల్లవాడు: ఊహూ...నేను తీయను.

తండ్రి: ఏ...

పిల్లవాడు: నిద్రపోయేటప్పుడు వచ్చే కలలు చక్కగా కనిపించాలని.

కె.సాహిల్, 6వ తరగతి, గౌతమ్ మోడల్ స్కూల్, హైదరాబాద్.

చార్జింగ్ ఎవరికి పెడుతున్నారు?

పిల్లలూ..! ఇక్కడ మూడు రోబోలున్నాయి చూశారుగా. ఈ మూడు బ్యాటరీ ఛార్జింగ్ పెట్టుకున్నట్లు పెద్ద ఫోజు కొడుతున్నాయి కానీ, వీటిలో ఒక్కదానికి మాత్రమే నిజంగా ఛార్జింగ్ అవుతోంది.
అదేమిటో కనిపెట్టండి చూద్దాం.





పది తేడాలేవబ్బా...

హోయ్ చిన్నారులూ... ఈ రెండు బొమ్మల్లో పది తేడాలున్నాయి. అవేంటో గుర్తించి సున్నా చుట్టండే.

ఎవరోచ్?

హోయ్ పిడుగులూ! కింద బోలెడంతమంది శాంతాక్లజ్ బట్టలు వేసుకున్నారు కదా. వీరిలో ఒకరు మాత్రమే శాంతా మిత్రుడు. అతడు టోపీ, బెల్టు పెట్టుకున్నాడు. గివ్వకూడా పట్టుకున్నాడు. పైగా నవ్వుతున్నాడు. ఎవరో గుర్తించి సున్నా చుట్టండి.

దారి చెప్పేస్తే పోలా!

ఇక నిశ్చింత... నిర్భయం...

రాజీవ్ ఆరోగ్యశ్రీతో అభయం

దేహం ఒకటి ఉందని సందేహం రానీయకపోవడమే ఆరోగ్యం అన్నాడు చలం,తన మ్యూజింగ్స్‌లో. దేహంపై సందేహం పెను సంక్షోభానికి సంకేతం. ఆరోగ్యవంతమైన మనిషే ఆనందమయ సమాజానికి అద్దం. అలాంటి ఆనందమయ సమాజాన్ని తీర్చిదిద్దే బృహత్ యజ్ఞంలో భాగమే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం రాష్ట్రమంతటా ఏడున్నర కోట్ల మందికి వర్తింపు

సర్వేజనా సుఖినోభవంతు అన్నది ఎంతో ఉదాత్తమైన భావన, ఆలోచన, అభిలాష. సర్వజనులూ సుఖంగా ఉండటమే సత్పరిపాలకుల కోరిక, ఆశ, ఆశయం. వైద్యో నారాయణ హరి అన్నారు. స్వయంగా వైద్య నారాయణుడే పరిపాలకుడిగా ఉన్నప్పుడు ప్రజారోగ్యానికి అదే తిరుగులేని భరోసా. అనతికాలంలోనే 76 ప్రాజెక్టులు చేపట్టి అపర భగీరథుడిగా అవతారమెత్తడమే కాకుండా రాజీవ్‌ఆరోగ్యశ్రీతో ధన్వంతరిగా దర్శనమిస్తున్నాడు. నిరుపేదలకు సైతం ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడానికి ఉద్దేశించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకమే అందుకు ప్రబల తార్కాణం.

పేదవాడి జబ్బు కుటుంబాన్నే కుంగదీస్తుంది. సొమ్ముల్లేక, వైద్య చికిత్స కరువైతే చివరకు సమాజంలోని బహు సంఖ్యాక వర్గం రోగగ్రస్థమై ప్రగతి పడకేస్తుంది. పేదవారెవరికీ అలాంటి దుస్థితి రాకుండా చూడాలన్న ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి సదాలోచన రాజీవ్ ఆరోగ్యశ్రీ రూపంలో ఇప్పుడు సఫలమైంది. రాష్ట్రంలోని 90 శాతం ప్రజానీకానికి ఈ పథకం ఆరోగ్య ప్రదాయినిగా మారింది. వ్యాధి బాధలు లేని సుఖ సంతోషమయ సమాజాన్ని ఆవిష్కరించే దిశలో ఇదో గొప్ప ముందడుగు.

తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద కుటుంబాల వారికి రెండు లక్షల రూపాయల బీమా

వ్యాధి రహిత సమాజం

ప్రజా జీవితంలోకి అడుగు పెట్టక ముందు ఒక డాక్టరుగా రూపాయికే వైద్య సేవలు అందించిన డాక్టర్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఖర్చుకు వెనుకాడకుండా ఒక శాశ్వత కార్యక్రమాన్ని రూపొందించాలన్న అంతర్మథనానికి వాస్తవ రూపం రాజీవ్ ఆరోగ్యశ్రీ.

ముఖ్యమంత్రి సహాయనిధి (సి.ఎం.ఆర్.ఎఫ్.) ద్వారా వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి వారికి ఉదారంగా నిధులు మంజూరు చేసిన

863 గుర్తించబడిన చికిత్సలు / శస్త్ర చికిత్సలు పైసా ఖర్చు లేకుండా లభ్యం

ముఖ్యమంత్రి, విస్తృత ప్రయోజనాల రీత్యా సి.ఎం. ఆర్.ఎఫ్.ను కూడా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో విలీనం చేశారు. 2004కి ముందు తొమ్మిదేళ్ళలో

సి.ఎం.ఆర్.ఎఫ్. నుండి రూ. 5 కోట్ల మేర సాయం అందగా, గత నాలుగేళ్ళలో డాక్టర్ రాజశేఖరరెడ్డి ఎంతో ఉదారంగా వ్యవహరించి రూ. 424 కోట్లు అందించారు. తద్వారా 1.23 లక్షల మందికి ఆరోగ్య సేవలు లభించాయి.

45 వేల మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు

ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా అందరికీ ఒకే రకమైన వైద్య సేవలను అందించడమే రాజశేఖరుని ఆశయం, సమ సమాజ స్థాపనకు ఆయన చేస్తున్న కృషికి ఇదొక నిదర్శనం. ఆధునిక వైద్య సౌకర్యాలను పేదలకు ఉచితంగా అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2007 మార్చి 31న మూడుజిల్లాలలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ పథకాన్ని మలి దశలో మరో పది జిల్లాలకు, తాజాగా మిగిలిన పది జిల్లాలకు విస్తరించారు. దేశ వైద్య చరిత్రలోనే విప్లవం సృష్టిస్తున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రాష్ట్ర మంతటా ఏడున్నర కోట్ల మందికి వర్తించే విధంగా యుపిఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ ప్రారంభించారు.

తెల్ల రేషన్ కార్డు (తెలుపు, అన్నపూర్ణ, అంత్యోదయ) కలిగి ఉన్న కుటుంబాల వారందరూ అర్హులుగా ఉండే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఇప్పటి వరకు 13 జిల్లాలలో మొత్తం ఏడు లక్షల మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, వారిలో వైద్యులు గుర్తించిన దాదాపు 45 వేల మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు జరిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వం రూ.200కోట్లు ఖర్చుచేసింది.ఈపథకంలో భాగంగా ఒక్కొక్కరికి ఆరు లక్షల రూపాయలు ఖర్చయ్యే కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్సను 190 మందికి కల్పించారు.

తెల్ల రేషన్ కార్డు ఆధారంగా పేద కుటుంబాల వారికి ఇచ్చే హెల్త్ కార్డు శ్రీరామరక్షగా, రెండు లక్షల రూపాయల వరకు వైద్య సదుపాయాలను బీద రోగులు ఉచితంగా పొందవచ్చు. రోగులకు తగిన సహకారం అందించేందుకు ఆరోగ్య మిత్ర వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. ఎంతో పారదర్శకంగా అమలవుతున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పట్ల పలు రాష్ట్రాలు ఆసక్తి చూపడం విశేషం.

ఆరోగ్యశ్రీ బడ్జెట్ రెట్టింపు

దశల వారీగా రాష్ట్రమంతటా అమలులోకి తెచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి పేద రోగికి ఖర్చులేని వైద్యం అందించేందుకు వీలుగా బడ్జెట్ నిధులను రూ. 450 కోట్ల నుండి రూ. 950 కోట్లకు పెంచుతూ రాష్ట్ర మంత్రివర్గం తాజాగా నిర్ణయం తీసుకుంది. ఆరంభంలో చేపట్టిన 330 రుగ్మతలకు అదనంగా మరో 533 వెరసి 863 రుగ్మతలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లో భాగమైన 320 ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తున్నారు.శస్త్రచికిత్స తరువాత కూడా ఏడాదిపాటు మందులు, ఇతర సేవలు అందిస్తారు.

ఆరోగ్యశ్రీ కోసం ఇప్పటి వరకు రూ. 200 కోట్లు ఖర్చు

మరోవైపు ఇప్పటికే ప్రజాదరణ పొందిన 104, 108 సేవలను మరింత విస్తృత పరిచి, గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సంచార వైద్య శాలల సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకోసం ప్రస్తుతం ఉన్న 502 అంబులెన్స్‌ల సంఖ్యను 652కు పెంచుతున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 108 అంబులెన్స్‌ల సేవల కోసం రోజుకు 60 వేల కాల్స్ వస్తుండగా, ఇప్పటివరకు సకాలంలో రోగులను ఆసుపత్రులకు తరలించడం ద్వారా 30 వేల మంది ప్రాణాలు కాపాడారు. ఇలా సకాలంలో వైద్యం లభించి ప్రాణాపాయం నుండి బయటపడిన వారిలో 80 శాతం మందికి పైగా బడుగు, బలహీన వర్గాల వారే ఉండటం విశేషం.

పల్లెల్లో సరైన వసతులు లేక, వైద్యానికి నోచుకోని వారికి 104 వాహనాల ద్వారా ఉచిత వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తోంది. తొలిదశలో 100 వాహనాలతో వైద్య సేవలను విస్తరిస్తోంది. అక్టోబర్ నాటికి 475 వాహనాలతో రాష్ట్రవ్యాప్తంగా

రాష్ట్రంలో 108 అంబులెన్స్ సేవల ద్వారా 30 వేల మంది ప్రాణాలు కాపాడారు

320 ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం

విస్తరించడం జరుగుతుంది. ఈ 104 వాహనాలలో తర్ఫీదు పొందిన వైద్య సహాయకసిబ్బంది శిశువులకు టీకాలు మొదలుకుని గర్భిణీలందరికీ సురక్షిత ప్రసవానికి, టీబి, హెచ్.ఐ.వి. వ్యాధి నిరోధకానికి, చక్కెర వ్యాధి, రక్తపోటు ఉన్న వారికి సైతం ఆరోగ్యపరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తారు. అందుకు తగిన మందులను ఉచితంగా ఇస్తారు. తదుపరి వైద్య సేవలు,శస్త్ర చికిత్సలు అత్యవసరమైన రోగుల విషయంలో 104 వాహనాల నుండే రోగుల పరిస్థితిపై నిపుణులైన వైద్యులతో అప్పటికప్పుడే సంప్రదించి వారికి వైద్య ఏర్పాట్లు చేస్తారు.

పల్లెల్లో 104 వాహనాల ద్వారా ఉచిత వైద్యం

అన్ని రంగాలలో మహోన్నత ప్రగతిని సాధిస్తున్న ఈ శుభ తరుణంలో ఆంధ్రప్రదేశ్... ఆరోగ్యప్రదేశ్‌గా అవతరించడానికి అనువైన అన్ని చర్యలకూ నాంది పలికింది ప్రభుత్వం. సంపూర్ణ ఆరోగ్యం అందరి సొంతమైతే అంతకు మించిన సంతృప్తి మరొకటి లేనే లేదు.



హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నెంబరు 1800-425-7788

తెల్లకార్డు ఉంటే చాలు ఉచిత చికిత్సలు లభ్యం

పెరుగు గారె

చెక్కర పొంగలి

చెక్కర పొంగలి

కావలసినవి

బెల్లం ముక్కలు (చిన్నవి)- ముప్పావు గ్లాసు
బియ్యం - 1గ్లాసు
జీడిపప్పు - తగినన్ని
కిస్‌మిస్ - తగినన్ని
పంచదార - ముప్పావు గ్లాసు
నెయ్యి - కప్పు
పెసరపప్పు - అర గ్లాసు
కొబ్బరి చిప్ప - 1

చేసే విధానం

బియ్యం, పెసరపప్పు కడిగి కుక్కర్‌లోపెట్టి ఉడికించుకోవాలి. బెల్లాన్ని మెత్తగా చేసుకుని ఉంచుకోవాలి. కొబ్బరి ముక్కలు సన్నగా కోసుకోవాలి. మందపాటి గిన్నెలో ఉడికించిన బియ్యం, పెసరపప్పు, కొబ్బరి ముక్కలు, బెల్లం, పంచదార వేసుకుని కలియదిప్పుకోవాలి. దగ్గరకొచ్చాక యాలుకలపొడి, పచ్చకర్పూరం వేసుకోవాలి. తర్వాత నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్ వేసుకోవాలి. నెయ్యి ఎక్కువ వేసుకుంటే బావుంటుంది.అంతే రుచికరమైన చెక్కరపొంగలి తయార్!

పెరుగు గారె (ఆవడ)

కావలసినవి

మినపపప్పు - పావుకేజీ
పెరుగు - లీటర్
ఉల్లిపాయలు- 2
పచ్చిమిర్చి - 5
అల్లం- చిన్నముక్క
కొత్తిమీర - 2కట్టలు
పోపు దినుసులు - సరిపడా
కరివేపాకు - 4 రెబ్బలు
పసుపు - అర టీస్పూను
ఉప్పు - సరిపడా

చేసే విధానం

మినపపప్పును గారెల పిండిలా రుబ్బుకోవాలి (మినపప్పును ఉప్పు లేకుండా రుబ్బుకోవాలి). పెరుగును గిలక్కొట్టుకుని ఒక బేసిన్‌లో పెట్టుకోవాలి. బాండీలో నూనె వేడెక్కాక పోపు దినుసులు వేసుకుని పసుపు, సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు, దంచిన అల్లం వేసి కాస్త మగ్గాక పెరుగులో వేసుకోవాలి. అందులోనే ఉప్పు, కొత్తిమీర కూడా వేసుకుని కలిపి పక్కన పెట్టుకోవాలి. మరో గిన్నెలో నీళ్లు పోసి ఉప్పు కలుపుకుని పక్కన పెట్టుకోవాలి. బాండీలో నూనె కాగిన తర్వాత గారెలు వేసుకుని వేగాక వాటిని తీసి ఉప్పునీటిలో వేయాలి. నీటిని పీల్చుకున్నాక నెమ్మదిగా పిండి పెరుగులో వేసుకోవాలి. వీటికి గారెలు చిన్నవిగా వేసుకుంటే పెరుగు బాగా పీల్చుకుంటాయి.

చికెన్ రోస్ట్

కావలసినవి

చికెన్ - 1కేజీ
అల్లం వెల్లుల్లి పేస్ట్ - 2టేబుల్ స్పూన్లు
ఉల్లిపాయలు - 3
పచ్చిమిర్చి - 6
గరం మసాలా - 1టేబుల్ స్పూను
ఫుడ్ కలర్ - అర టీ స్పూను
ఉప్పు, కారం - తగినంత
నూనె - తగినంత

చేసే విధానం

చికెన్ శుభ్రంగా కడిగి ఒక గిన్నెలో వేసుకుని ఉప్పు, కారం, అల్లం వెల్లుల్లి, పసుపు కలిపి కుక్కర్‌లో పెట్టుకోవాలి. నాలుగు విజిల్స్ వచ్చాక కట్టేసుకోవాలి. బాండీలో నూనె కాగాక ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేయించుకుని ఉడికించిన చికెన్‌ని దానిలో వేసుకుని నీరంతా ఇగిరిపోయేదాకా కలియదిప్పుకోవాలి. కూర బాగా దగ్గరికి వచ్చాక గరం మసాలా, ఫుడ్ కలర్ వేసి కలియదిప్పుకొని కొత్తిమీర చల్లుకోవాలి.

చికెన్ రోస్ట్

గోంగూర రొయ్యలు

కావలసినవి

గోంగూర - 3 కట్టలు
పచ్చిమిర్చి - 100గ్రాములు
ఉల్లిపాయలు - 3
ఉప్పు - సరిపడా
కారం- సరిపడా
పసుపు - అర టీ స్పూను
రొయ్యలు - పావుకేజీ
కొత్తిమీర - 1 కట్ట

చేసే విధానం

గోంగూర, పచ్చిమిర్చి కొంచెం నీళ్లు పోసుకుని మగ్గపెట్టుకోవాలి. చల్లారిన తర్వాత మిక్సీ వేసుకుని పక్కన పెట్టుకోవాలి. బాండీలో ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేపుకోవాలి. పసుపు, రొయ్యలు వేసుకుని కలియతిప్పుకోవాలి. ఇప్పుడు కొంచెం నీళ్లుపోసుకొని మరుగుతుండగా ఉప్పు, కారం వేసుకోవాలి. ఇప్పుడు మిక్సీలో వేసుకున్న పచ్చిమిర్చి,గోంగూర ను కూడా అందులో వేసుకుని దగ్గరకు వచ్చేవరకు ఇగరబెట్టుకోవాలి. చిన్న బాండీలో నూనె కాగాక ఆవాలు, ఎండుమిర్చి, జీలకర్ర, కరివేపాకు, వెల్లుల్లిముద్ద వేసి వేగాక ఈ కూరలో వేసి కొత్తిమీర చల్లుకుంటే సరి. గోంగూర రొయ్యల కూర రెడీ.

గోంగూర రొయ్యలు

- అరుణ.కె.



క్రైమ్ కథ

దర్యాప్తు

- యర్నాగుల సుధాకరరావు

"కార్మిక నాయకుడు జాన్ హత్య జరిగి నేటికి రెండేళ్లవుతోంది. అతడి తమ్ముడు జార్జికి మనం ఏకపక్షంగా నాయకత్వం అప్పగిస్తే అతడు మొదట్లో ఉన్నంత స్పీడులో ఇప్పుడు లేడు సరికదా యాజమాన్యాలకు తొత్తుగా పనిచేస్తున్నాడు. ఎన్నో సమస్యలు పరిష్కారం కాకుండానే అలా ఉండిపోయాయి. ఇలా అయితే ఈఏడాది ఎలాంటి బోనస్‌లు, అడ్వాన్సులు మనం కళ్లచూడం" కార్మికుడు రజాక్ కోపంతో ఊగిపోయాడు.

ఆమాటలకు అక్కడ నేలమీద కూర్చునిఉన్న కార్మికులు "రజాక్ నీవు ఎప్పుడూ ఇంతే. కార్మికనాయకులపై కన్నెర్రతోనే ఆనాడు జాన్‌మీద ఇలానే తొత్తు అనేవాడవు. ఇప్పుడు అతడి తమ్ముడిని తొత్తు అంటున్నావు" అని అంతా రజాక్ మాటలను తప్పుపట్టారు.

ఆతరువాత మరోకార్మికుడు శామ్యూల్ మరింతగా రెచ్చిపోయి ప్రసంగించాడు. ఒకప్పుడు "సంఘనాయకత్వ స్థానంలో ఎవరున్నా ఏదైనా చేసేట్టు ఉండేది. ఇప్పుడు అలాలేదు. యాజమాన్యాలు నాయకులను డబ్బుతో కొనుగోలు చేసుకుని మిగిలిన కార్మికుల కడుపులు కొడుతున్నాయి. అందులో మన జార్జి ఈమధ్య చాలా డబ్బు సంపాదించాడు. కావాలంటే నావద్ద ఆధారాలున్నాయి. నిరూపించగలను"

అక్కడే వేదిక మీద ఉన్న జార్జి తల దించుకున్నాడు. పార్టీ నాయ కులు వచ్చినందున తాను ఏమి బదులీయకూడదని ఊరుకు న్నాడు. ఇలా అయితే కార్మికులు ఏదోవాగుతుంటారు. అని నాయకులు అందరికి సర్దిచెప్పి ఒకనిర్ణయం చేశారు. అదేమంటే జాన్ అందరు ఇష్టపడే నాయకుడు. అతడు హత్య గావింపబడిన తరువాత ఇక్కడ కార్మికనాయకత్వం ఒకరకంగా కుంటుపడింది. జాన్‌లో ఉన్న చొరవ జార్జికి లేకపోవచ్చు. మొదట్లో బాగానే చేసినా ఇప్పుడు పట్టనట్టుంటున్నాడు. కనుక కొత్తగా మరి రెండుసంఘాలు వెలిశాయి ఇది కార్మిక ఐక్యతకు గొడ్డలిపెట్టు. యాజమాన్యాలు లాభపడతాయి. ఇప్పుడు ఇక్కడ ఉన్న మూడుసంఘాలను ఒక్కటిచేసి ఈముగ్గురిలో ఒకరిని ఎన్నుకోవాల్సిఉంది. అందుకు కార్మికులు అంతా తమ ఓటు వినియోగించుకోవాలి" ఒక పెద్ద నిర్ణయాన్ని తెలిపాడు.

పార్టీనాయకుని నిర్ణయానికి అంతా బావుందన్నారు. ఆవారం సంఘ ఎన్నికలు. నామినేషన్ వేసింది ముగ్గురు. అందులో రజాక్, శామ్యూల్ ప్రచారంలో ముందంజలో ఉన్నారు. జార్జి వెనుకపడ్డాడు. జార్జిని కార్మికులు నిలదీయసాగారు. "నీవు చేసింది ఏమీలేదు. నిన్ను మరోసారి ఎన్నుకోలేం. నీఅన్న హంతకుల్ని పోలీసుల ద్వారా పట్టించడానికి కూడా చొరవ చూపించడంలేదు. బద్ధకంగానే గడిపావు. నువ్వు అడగనందువల్లే కేసు నీరుగారిపోయింది" అని ముఖం మీదే చెప్పేయసాగారు.

దాంతో అతడు ఎలాంటి ప్రచారానికి పోకుండా ఊరుకున్నాడు. ప్రధానపోటీ రజాక్ శామ్యూల్ మధ్యనే ఉంది. ఇద్దరు ఖర్చు బెట్టడంలో వెనుకాడడంలేదు. పోలింగ్‌కు ముందు రోజు కార్మికవాడలో పెద్దగలాట అయ్యింది. అందులో రజాక్ వెనుక ఉన్నవాళ్లకు నెత్తుటి గాయాలయ్యాయి. స్థానిక ఎమ్.ఎల్.ఏ. వచ్చి శామ్యూల్‌వైపు ప్రచారం కూడా చేశాడు. ఒకరకంగా కార్మికవాడలో ఉద్రిక్తత ఏర్పడింది. 'ఇదేం ఎన్నికలు తీరు?' అని పలువురు ముక్కుమీద వేలేసుకున్నారు.

రజాక్ ప్రచారంలో నువ్వా నేనా అన్నట్టున్నా అతడికి గెలుపు మీద నమ్మకం పోయింది. శామ్యూల్ గూండాయిజానికి దిగడంతో తట్టుకోలేకపోయాడు. నేరుగా పోలీసులవద్దకువెళ్లి జాన్‌ను రెండేళ్లక్రితం శామ్యూలే చంపించాడు. ఆహత్య చేసింది ఇద్దరు కిరాయి గూండాలు అని పేర్లతోసహ చెప్పాడు. ఆరాత్రే కార్మికవాడలోకి పోలీస్‌వాన్ వచ్చింది. ప్రచారంలోఉన్న శామ్యూల్‌ని పొరుగూరు నుంచి వచ్చి ప్రచారం చేస్తున్న గూండాలిద్దరిని పోలీసులు అరెస్టుచేశారు. అర్థరాత్రివరకు ఇంటరాగేషన్ జరిగింది.

రజాక్ మీద శామ్యూల్ చెప్పాల్సినవి చెప్పాడు. 'అసలు హత్యాపథకం వేసింది రజాక్. నేనెంతవద్దన్నా జాన్ హత్య జరిగితీరాలి. లేకుంటే మనం కార్మికనాయకులం కాలేం' అని చెప్పాడు. తొలుత తనకే నాయకత్వం వదిలేస్తానన్నాడు. తీరా పోటీబరిలోకి దిగాడు. ఇద్దరూ కలిసి జాన్‌హత్యచేయించాం. అదీ పొరుగూరులో హత్యచేయించాం. కిరాయిగూండాలు చేసి పారిపోయారు. ప్రత్యక్షసాక్షులు చూసే వీలు అర్ధరాత్రివేళ లేనందున హంతకుల్ని ఎవరూ చూడలేదు. కనుకనే మేము తెరమీదకు రాలేదు. ఏదీ దాచకుండా మొత్తం గుట్టువిప్పాడు.

రజాక్‌ను అరెస్టుచేశాక అతడు నాలుక కరుచుకున్నాడు. ఇద్దరూ కలిసి చేసిన హత్యను చాలా జాగ్రత్తగా మూడోవ్యక్తికి తెలియకుండా ఇంతకాలం దాచగలిగారు.కార్మికనాయకుడు కావాలనే తలంపుతో ఇద్దరిమధ్య పొరపొచ్చాలు వచ్చినా ఏఒక్కరు తాము చేయించిన హత్యకోసం నాలుకజారినా ఇద్దరికి కారాగారం తప్పదు. అందుకే ఏఒక్కరు నోరు విప్పరనుకుని పోటీబరిలో దిగారు. కానీ మరోలా అయ్యింది. అనవసరంగా తానే నోరుజారానని బాధపడ్డాడు.

రజాక్‌ను అరెస్టుచేశాక అతడు నాలుక కరుచుకున్నాడు. ఇద్దరూ కలిసి చేసిన హత్యను చాలా జాగ్రత్తగా మూడోవ్యక్తికి తెలియకుండా ఇంతకాలం దాచగలిగారు.కార్మికనాయకుడు కావాలనే తలంపుతో ఇద్దరిమధ్య పొరపొచ్చాలు వచ్చినా ఏఒక్కరు తాము చేయించిన హత్యకోసం నాలుకజారినా ఇద్దరికి కారాగారం తప్పదు. అందుకే ఏఒక్కరు నోరు విప్పరనుకుని ఎన్నికలబరిలో దిగారు. కానీ మరోలా అయ్యింది. అనవసరంగా తానే నోరుజారానని బాధపడ్డాడు.

అసలు అభ్యర్థులు జైలుపాలు కావడంతో ఎన్నిక ఆగిపో యింది. జార్జినే కార్మికులు కొనసాగించడానికి నిర్ణయించుకున్నారు. ఆరోజు వేదికమీద జార్జి గొంతు విప్పాడు. "కార్మిక మిత్రులారా! నేనూ మాఅన్న బాటలో మీకోసం మీహక్కులకోసం పరితపించేవాడినే. అయితే మాఅన్నను చంపిన హంతకులు దొరకనందున నేను మానసికంగా చాలా బాధపడుతుండేవాడిని. ఈమధ్య పోలీసు ఆఫీసర్ ఒకాయన మాఅన్న హత్య కేసు దర్యాప్తుకోసం వచ్చేటట్టు పైఅధికారుల ద్వారా చేయగలిగాను. ఆవచ్చిన అధికారి రజాక్, శామ్యూల్ పైనే అనుమానం వ్యక్తంచేశాడు. వారిద్దరు మాఅన్నమీద లేనిపోని అభాండాలు వేసేవారు. ఇప్పుడు నామీద అదేపనిగా వాగుతూనే ఉన్నారు. ఈకోణంలో ఆఇద్దరిని అనుమానించారు పోలీసులు. అయితే చంపేటంత క్రూరులు కారు' అని చెప్పాను. లేకుంటే ఆరోజే అరెస్టుచేసి ఇంటరాగేట్ చేసేవారు. ఈలోగా మనమంతా అనుకోకుండా ఎన్నికల వరకు వెళ్లాం. వారి పాపం పండి ఇద్దరూ పోటీకి దిగారు. తీరా వారికివారే బయట పడిపోయారు. పోలీసులు ఆరోజు అనుమానించింది నూటికి నూరు శాతం నిజమైంది" అంటూ ముగించాడు.

అట్టమీది కథ

2009 గొరిల్లా సంవత్సరం



ఆ హంతకులు చీకటి పడేంతవరకూ కాచుకుని కూర్చున్నారు. చీకటి పడ్డాక, చెట్లు చాటున నక్కుతూ ముందుకు కదిలారు. ఒక మట్టి దిబ్బ పక్కన దాక్కుని భుజాన వేళ్లాడుతున్న ఆటోమేటిక్ ఆయుధాలను తీసి, గురి చూసి ఒక్క పెట్టున కాల్చడం మొదలెట్టారు. కొన్ని నిమిషాలు ఆ ప్రాంతమంతా తుపాకి శబ్దాలతో దద్దరిల్లిపోయింది. ఆ తరువాత నిశ్శబ్దం. భయంకరమైన నిశ్శబ్దం. శవాలకు రాజ లాంఛనాలతో, హృదయ విదారకంగా రోదిస్తున్న ఊరి ప్రజలు అంతిమ సంస్కారాలు నిర్వర్తించారు. ఆ తరువాత ఆ శవాల ఫోటోలు పేపర్లలో ప్రచురితమయ్యాయి. సభ్య ప్రపంచం నిరసనలు...హడావిడి...నిశ్శబ్దం. ఇంతకీ చనిపోయింది ఎవరంటే ఒక గొరిల్లా కుటుంబం. తగ్గిపోతున్న గొరిల్లాలను కాపాడడానికి 2009ని గొరిల్లా సంవత్సరంగా ప్రకటించేశారు. అసలు గొరిల్లాల సంఖ్య ఎందుకు తగ్గుతోంది? కారణాలేంటి? వంటి వివరాలు ఈ వారం మీకోసం...

డా॥ కాకర్ల ాడి విజయ్

ఆఫ్రికాలోని చాలా ప్రాంతాల్లో 'బుష్‌మీట్' చాలా రుచికరమైన ఆహారం. పైగా అటువంటి మాంసాన్ని తినడం సాంప్రదాయం కూడా..!. కానీ ప్రస్తుతం ఆ సాంప్రదాయం విస్తరిస్తోంది... వాణిజ్య రూపంలో. దాంతో చిన్న చిన్న అడవి జంతువులను కొట్టి తినేవాళ్లు చింపాంజీలు, గొరిల్లాల వంటి భారీ జంతువుల వెంటపడడం ప్రారంభించారు. మాంసాన్ని యూరప్ వంటి దేశాలకు దొంగతనంగా ఎగుమతి చేస్తున్నారు కూడా. అంతరించిపోతున్న జంతువుల మాంసం ఇప్పుడు లండన్ వీధుల్లో లభిస్తోంది చాలా చోట్లలాగే. నెమ్మదిగా కదలడం, వెంటనే తప్పించుకోలేకపోవడం, ఒకేసారి భారీస్థాయిలో మాంసం లభించడం వంటి కారణాల వల్ల వేటగాళ్ళు గొరిల్లాల వైపే మొగ్గుచూపుతున్నారు. ఆ కారణంగా ఛిన్నాభిన్నమైన గొరిల్లా కుటుంబాలెన్నో..!!

ఇక వీటికి తోడు గొరిల్లాల సహజ ఆవాస ప్రాంతాల్లో మానవ కార్యక్రమాలు ఎక్కువగా జరగడం వాటి ఉనికికి భంగం కలిగిస్తోంది. ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో సందర్శకులు గొరిల్లాలను చూడడానికి వస్తుండడంతో ఆదాయం బాగానే ఉన్నా.... వారు తమతోపాటు వ్యాధుల్ని తీసుకొస్తున్నారు. 2004లో వందలాది గొరిల్లాలు లిబోలా వైరస్ సోకి చనిపోయాయి. మధ్య ఆఫ్రికాలో దాదాపు 5000 గొరిల్లాలు వైరస్ వల్ల చనిపోయాయని అంచనా.!

ఇంత భారీస్థాయిలో ఈ భారీ జంతువులు అంతరించిపోతుండడం జంతు ప్రేమికులను కలవరపరిచింది. ఐక్యరాజ్య పర్యావరణ కార్యక్రమం, యునెస్కో వంటి సంస్థల ఆధ్వర్యంలో గొరిల్లాలను అంతరించిపోకుండా కాపాడాలని అనేక ప్రణాళికలు సిద్ధమయ్యాయి. జూన్1, 2008న "గొరిల్లా ఒప్పందం" అమలులోకి వచ్చింది. ఆ క్రమంలోనే 2009వ సంవత్సరాన్ని "గొరిల్లా సంవత్సరం"గా ప్రకటించారు.

వాటికంత ప్రాధాన్యత ఎందుకు?

ఇంతకీ గొరిల్లాలు ఏటువంటి జంతువులు? వాటికంత ప్రాముఖ్యం ఎందుకు? అంటే... అది గొరిల్లానా గొల్లభామా అన్న విషయం ముఖ్యం కాదు. మనతో కలిసి (మనకంటే ముందే ఆవిర్భవించాయి కాబట్టి మనమే వాటితో కలిసి జీవించాలి) జీవించవలసిన జీవులను అవి అంతరించిపోయే స్థాయివరకూ మట్టుబెట్టడం మానవులకు మంచిది కాదన్నది ముఖ్యం. అయినా గొరిల్లాలు మనకు అతి ముఖ్యమైన జంతువుల కిందే లెక్క. అందుకు ఒక్క కారణం చాలు. గొరిల్లా డిఎన్ఎ దాదాపు 98-99 శాతం



నేనుండగా నీకేం భయం కన్నా!

ఇలా చేస్తే గొరిల్లాల సంఖ్య తగ్గక ఏమౌతుంది?

మన డిఎన్ఎను పోలివుంటుంది. చింపాంజీల తరువాత మానవులకు అత్యంత దగ్గరగా వున్న జంతువులు గొరిల్లాలే మరి. మన దగ్గరి బంధువులను (సైన్సు నమ్మని వారికి ఈ మాట రుచించకపోవచ్చు. మెదడు వ్యాధితో గిర గిరా తిరిగే పంది మాత్రం వరాహావతారమని పూజిస్తారు.) అంతరించిపోకుండా కాపాడుకోవడడం మనకి అవసరమే కాదా..!

గొరిల్లాలు అతిపెద్ద మహావానరాలు. ఆఫ్రికాలో మాత్రమే కనిపించే భూచరాలు. దాదాపు 7 మిలియన్ సంవత్సరాల క్రితం మానవులు, చింపాంజీల నుండి శాఖగా ఏర్పడ్డాయి. ఇటువంటి మహావానరాలను వ్యాధి, వేట నుండి రక్షించడానికి అవసరమైన నిధులను సమకూర్చుకుని మన పూర్వీకులను కాపాడుకోవాలనే ఉద్దేశ్యమే. ఈ గొరిల్లా సంవత్సరానికి ప్రారంభం. దాదాపు 6,30,000 డాలర్ల నిధులను సమకూర్చుకోవాలని ఆశిస్తున్నారు. ఆ నిధులతో గొరిల్లా హంతకులను ఎదుర్కొనడం, గొరిల్లాలను చూడడానికి ఎక్కువ మంది సందర్శకులను ఆకర్షించడం, వాటి సహజ ఆవాసాలను అభివృద్ధి పరచడం, పరిరక్షించడం ముఖ్య కార్యక్రమాలు.

గొరిల్లాలు మాత్రమే కాకుండా ఆఫ్రికాలోనే ఉండే చింపాంజీలు, బొనోబోలు, ఆసియా ప్రాంతంలోని ఒరాంగుటాన్లు (ఇవన్నీ మహా వానరాలే) కూడా అంతరించిపోయే దశలోవున్నాయి. ప్రస్తుత వేగం చూస్తుంటే ఇరవైఒకటవ శతాబ్దం ముగిసే లోపలే ఇవి కనుమరుగైపోయే సూచనలు కనిపిస్తున్నాయి. కొన్ని జాతులు ఇంకొన్ని దశాబ్దాల్లోనే మాయమైపోవచ్చు.

మానవులు గొరిల్లాల గురించి విస్తృతంగా తెలుసుకొన్నది గత మూడు నాలుగు దశాబ్దాల్లోనే. గొరిల్లాల గురించి తొలి శాస్త్రీయ వివరణ 1847లో వచ్చింది. ఆ తరువాత రెండు సంవత్సరాల్లో మిగతా జాతులు కూడా గుర్తించబడ్డాయి. అయితే శాస్త్రీయమైన అధ్యయనం మాత్రం 1920లో ప్రారంభమైందని చెప్పవచ్చు.



ఇవే మా ఆహారం

సిగ్గు ఎక్కువే

గొరిల్లాల ఆకారాన్ని బట్టి అది క్రూర జంతువనే అభిప్రాయం కలుగుతుంది. కానీ గొరిల్లాలు చాలా నెమ్మది జీవులు. పైగా సిగ్గరులు కూడా. కావాలని ఎటువంటి హానీ తలపెట్టవు. శాకాహరం భోజనం, ఎక్కడ అవసరమైతే అక్కడే 'పడక' ఏర్పాటు చేసుకుని తర్వాత వెళ్లి పోయే 'సంచార' జీవులవ్వడం వలన అవి వేరే జంతువులతో పోటీ పడే అవసరం లేదు. పైగా వాటికి శత్రువులు లేకపోవడం కూడా వాటి నెమ్మది తత్వానికి కారణం కావచ్చు. నిత్యం ఆకులూ, మొగ్గలూ తింటూ, మధ్యాహ్నాలు విశ్రాంతి తీసుకుంటూ, గుంపులు గుంపులుగా కదిలిపోతూ కాలం వెళ్లబుచ్చుతాయి. కోతుల జాతుల్లోలాగే వీటిలోనూ ఒకదాని కొకటి 'పేలు' చూడడం, దువ్వడం వంటి అలవాట్లున్నాయి. అయితే ప్రతి తల్లిదండ్రుల లాగే ఇవి కూడా తమ పిల్లలను జాగ్రత్తగా కాపాడుకుంటాయి. వీటికి మనుషులకంటే 20 రెట్లు అధిక శక్తివుంటుందని అంటారు. కానీ ఈ వాదనకి సరైన ఆధారాల్లేవు. అంత బలం కాకపోయినా మనకంటే ఎక్కువ బలమేవుంటుంది. మూడు నాలుగేళ్ల పిల్ల గొరిల్లాని కూడా కొన్నిసార్లు అదుపు చేయడానికి నలుగురైదుగురు కావాల్సివస్తుంది.

వేటగాళ్ళు చిన్న పిల్లలను బంధించి అమ్ముకుంటారు. కానీ చిన్నవి గుంపునుండి వేరుగా వెళ్లవు కాబట్టి వీటికోసం మిగతా పెద్దవాటిని చంపేస్తుంటారు. సాధారణంగా గుంపులోని పెద్ద గొరిల్లాలు (మగవి) మిగతా వాటిని కాపాడుతుంటాయి. అందువల్ల ముందుగా వేటగాళ్లకు బలయ్యేవి అవే..!

ఇయర్ ఆఫ్ గొరిల్లా

ఆఫ్రికాలోని ర్వాండా, ఉగాండాల్లో ఎక్కువగా కనిపించే కొండ గొరిల్లాలు విపరీతంగా సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. ఈ పర్యాటక పరిశ్రమ ఆదాయం కాఫీ, టీ పరిశ్రమలను మించి ర్వాండాకి అత్యధిక విదేశీమారకాన్ని సమకూర్చుతోంది. ఈ నేపథ్యంలో మిగతా ప్రదేశాల్లో కూడా ఒక పద్ధతి ప్రకారం పర్యాటక రంగాన్ని (మహావానరాలను చూడడానికి వచ్చే వారికోసం) అభివృద్ధి చేయడం కూడా 'ఇయర్ ఆఫ్ గొరిల్లా' ప్రణాళికలో భాగమే.

కాంగో ప్రాంతంలో ఇంటి అవసరాలకోసం బొగ్గు వాడకం అధికం. బొగ్గు కోసం అడవుల్ని నరికేయడమూ అధికమే. పర్యవసానంగా అటవీ జంతువులపై ప్రత్యేకించి గొరిల్లాలపై అది దుష్ప్రభావం చూపిస్తోంది. అందువల్ల కాంగోలోని ప్రజలకు ప్రత్యేక స్టవ్‌లు సరఫరా చేసి, అటవీ సంపదను కొల్లగొట్టడం ఆపాలని అధికారుల ప్రయత్నం.

మాంసంపై మోజు

ప్రపంచంలో చాలా ప్రాంతాల్లో (ఆఫ్రికా బయట కూడా) బుష్ మీట్ పై మోజు పెరుగుతోంది. అధిక రాబడి వస్తుండడంతో వేటగాళ్ళు ఈ జంతువులను చంపి, వాటి మాంసాన్ని అమ్మడానికి మొగ్గు చూపుతున్నారు. కేవలం కాంగో బేసిన్ ప్రాంతంలో వుండే ఏటా

గొరిల్లాల గొప్పదనం

గొరిల్లాలు, చింపాంజీల కంటే గొరిల్లాలు, మానవుల జన్యువులే ఎక్కువ దగ్గరగా ఉంటాయి.

గొరిల్లాలకు కాళ్లూ, చేతులూ వున్నా అవి నాలుగు చలనాంగాలపైనా నడుస్తాయి. కానీ ఎక్కువ బరువు కాళ్లపైనే తీసుకుంటాయి. చేతులను ముడిచి, మెటికలపై నడుస్తాయి.

వాటి చేతులు చాలా పొడవుంటాయి. వెస్టర్న్ గొరిల్లాలో మగ గొరిల్లా చేతులు దాదాపు 7-9 అడుగుల పొడవుంటాయి. (ఆజానుబాహులంటే అవే కాబోలు) అంటే శరీరం కంటే చేతులే పొడవు!

మగ గొరిల్లాలు 6 అడుగుల ఎత్తు పెరిగితే ఆడవి సగటున 5 అడుగుల ఎత్తుంటాయి. మగవి 200 కిలోల బరువు తూగుతాయి.

గొరిల్లాలు సాధారణంగా దాదాపు 50ఏళ్ల వరకూ జీవిస్తాయి. వీటి పిల్లలు మూడేళ్ల వరకు వీటితోనే వుంటాయి.

అవి నాలుగేళ్ల కొకసారి గర్భం ధరిస్తాయి. ఒకవేళ శిశువులు పుట్టగానే చనిపోతే (40-50శాతం అలాగే చనిపోతాయి) మూడేళ్లకే గర్భం ధరించవచ్చు.

గొరిల్లాలు పది నుండి నలభై వరకు గుంపుగా జీవిస్తాయి. అంత గుంపుకి సాధారణంగా 1-5 'పెద్దదిక్కు' మగవి వుంటాయి. మిగతావి ఆడవీ, పిల్లలూ.

గొరిల్లాలు పక్షుల్లాగే గూళ్లు కట్టుకుంటాయి. అవి చెట్లపైన చేతికందిన కొమ్మల్ని పీకి చిన్న మంచంలా ఏర్పాటు చేసుకుంటాయి. ప్రతిరోజూ కొత్త గూడు ఏర్పరుచుకుంటాయి.

గొరిల్లాలు మనుషులలాగే తెలివి గలవి. పనిముట్లు వాడటంలోనూ, హావభావాలను ప్రకటించడంలోనూ అవి ఆరితేరినవి. మానవుల్లా 'భాష' లేకపోయినా అవి మనం మాట్లాడే భాషని అర్థం చేసుకోగలవు (ట్రైనింగ్ తరువాత). గొరిల్లాలు 20 రకాల శబ్దాలు చేయగలవు.

గొరిల్లాలకి సహజ శత్రువులు లేవు. ఒక్క మానవుడు తప్ప. ఇప్పుడు మానవుల వల్లే అసలు గొరిల్లాలే కనుమరుగయ్యే పరిస్థితి వచ్చింది.

గొరిల్లాలు సాధారణంగా శాంత స్వభావులు. ఆ కారణంగానే మానవులు వీటితో వుంటూ వీటి అలవాట్లను తెలుసుకునే వీలు కలిగింది.

మానవుల వేలిముద్రల్లా గొరిల్లాల 'ముక్కు ముద్రలు' ప్రత్యేకంగా వుంటాయి. ఏ రెండు గొరిల్లాల ముక్కుముద్రలూ ఒకేలా వుండవు.

గొరిల్లాలు చాలా అరుదుగా నీరు తాగుతాయి. ఒకవేళ తాగవలసివస్తే చేతిని వెనక్కుతిప్పి (అరచేయి పైకి వచ్చేలా) నీళ్లలో తడుపుతాయి. ఆ చేతి వెంట్రుకలను నీళ్లలో నానేలా చేసి, ఆ వెంట్రుకలను పీల్చుకుని నీళ్లు తాగుతాయి.

చూడటానికి భయంకరంగా కనిపించే గొరిల్లాలు సంపూర్ణ శాకాహారులు. ఎప్పుడో తప్ప నత్తల్ని, పురుగుల్నీ తినవు. ఇవి బాగా ఇష్టంగా తినేవి వెదురు చిగుళ్లు.

తొలిరోజుల్లో గొరిల్లాలన్నీ ఒకే జాతివని భావించేవాళ్లు. కొన్ని సంవత్సరాల క్రితం వీటిని తూర్పు, పశ్చిమగొరిల్లాలుగా విభజించారు. ప్రస్తుతం నాలుగు ఉపజాతులుగా పరిగణిస్తున్నారు. పశ్చిమ గొరిల్లాలకు వెడల్పాటి ముక్కుంటుంది.

తూర్పు గొరిల్లాల వెంట్రుకలు నల్లగా వుంటే పశ్చిమ జాతివాటికి ముదురు గోధుమరంగులో వుంటాయి.

మౌంటెయిన్ గొరిల్లాకి పొట్టి చేతులు ఉండి వెంట్రుకలు మృదువుగా, పొడవుగా వుంటాయి.

దాదాపు 5 మిలియన్ టన్నుల అడవి జంతువుల మాంసం విక్రయించబడుతోందని అంచనా.. ఇది కాక జీవించివున్న జంతువులను బంధించి అమ్మడం, వాటి శరీరభాగాలను 'వైద్యం' కోసం తీసుకోవడం వంటివి అదనపు నష్టాలు. ఒక అంచనా ప్రకారం ఒక పసి గొరిల్లాను సజీవంగా బంధించడానికి దాదాపు 14 గొరిల్లాలు రకరకాల కారణాల వల్ల అంతమైపోతున్నాయి.

సంఖ్య తగ్గటానికి సవాలక్ష కారణాలు

ఈ విధంగా నిమిషాలలో అనేక గొరిల్లాలు చనిపోవడం ఒక ఎత్తైతే, ఎబోలా వైరస్ సోకి వందలాది గొరిల్లాలు చనిపోవడం మరొక ఎత్తు. అవి ఎక్కువ శాతం మానవ లక్షణాలే కలిగివుండటంతో మానవులకు సోకే అన్ని రకాల వ్యాధులూ-జలుబుతో సహా వాటికి సోకుతాయి. కానీ వాటినుండి రక్షించుకునే అవకాశమే వీటికి లేదు. గొరిల్లాలు మూడు నాలుగేళ్లకోసారి గర్భం ధరించడం వల్ల సంతానోత్పత్తి కూడా వాటి సంఖ్య పెరగడానికి సహకరించడం లేదు. అవి సగటున యాభై ఏళ్లు జీవించినా, అడవులలో 35-40 సంవత్సరాలకు మించి జీవించవని తెలిసింది.



అమ్మా! వేటగాళ్లు వెళ్లిపోయారా?

గొరిల్లాలు నివసించే ప్రాంతాలలో అస్థిర రాజకీయ వాతావరణం వుండటం మరో ప్రతికూలాంశం. నిత్యం గొడవలు, యుద్ధాలతో నిండిన ప్రదేశాల్లో వీటి పరిరక్షణా ప్రణాళికలు సమర్థవంతంగా అమలు చేయడం దుస్సాధ్యం. ఈ యుద్ధాలు, అశాంతి కారణంగా వేలాది శరణార్థులు, బాధితులు అరణ్యాలలో నివాసమేర్పరుచుకుంటున్నారు. ఆ విధంగా అడవి జంతువులకు మరో సంకటం ఏర్పడింది.

అటువంటి శరణార్థులు తమ జీవనం కోసం వేట, చెట్లను కాల్చి బొగ్గు చేసుకోవడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో గొరిల్లాల జనాభా 70శాతం పడిపోయిందని అధికారుల అంచనా. గత అంచనాల ప్రకారం పశ్చిమ గొరిల్లాలు రెండున్నర లక్షల కంటే తక్కువే ఉన్నాయని తెలిసింది. ఇక తూర్పు గొరిల్లాల పరిస్థితి మరీ దారుణంగా వుంది. అవి అన్నీ కలిసి ఆరేడు వేలకు మించి లేవు. ప్రస్తుత పరిస్థితిలో వాస్తవానికి ఆ సంఖ్య ఇంకా చాలా తక్కువగా ఉండవచ్చు.

వన్యప్రాణులతోనూ, పర్యావరణంతోను సఖ్యతగా ఉండవలసిన బాధ్యత నాగరికులమైన మనపైనే వుంది. అక్కడక్కడా ఇంకా వున్న అనాగరికులు సైతం అడవి తల్లిని వాడుకుంటూనే గౌరవిస్తారు. వారివల్ల అడవి నష్టపోయిన దాఖలాలు లేవు. ఏనాడైతే స్వార్థం, అత్యాశ ప్రవేశించిందో, మానవులు మృగాల కంటే దారుణమైపోయారు. దాదాపు ప్రతి అటవీ అంశాన్నీ తమ కోసం వాడుకో చూస్తున్నారు. వీటికి తోడు సర్వత్రా వ్యాపించిన మూఢ నమ్మకాలు, మూర్ఖవైద్య ప్రక్రియలూ లేనిపోని ప్రలోభాలు చూపించి అడవిని దోచుకునేలా చేస్తున్నాయి. అటువంటి మూఢనమ్మకాల ప్రోద్భలంతోనే సాక్షాత్తూ రక్షిత జంతుప్రదర్శనశాల నుండి పులిని చంపి తీసుకెళ్లారంటే మానవ మూర్ఖులకు అసాధ్యమైనదేది?

ఇటువంటి 'సంవత్సరాలు' ప్రత్యేకంగా ఎన్ని నిర్వహించినా లేకపోయినా ప్రతి ఒక్కరూ ప్రకృతిని, అందులోని సకల చరాచరాల్ని గౌరవించడం నేర్చుకోవాలి. నేర్పాలి. అప్పుడే గొరిల్లాలైనా, మానవులమైనా ప్రశాంతంగా జీవించగలిగేది.



అంతర్జాతీయ వత్సరాలు

కొన్ని అంశాలపై దృష్టి మళ్లించడానికి, అవగాహన కలిగించడానికి, ప్రాముఖ్యత పెంచడానికి, ప్రజల భాగస్వామ్యంతో ఆ అంశాన్ని అభివృద్ధి పరచడానికి కొన్ని ప్రత్యేక పద్ధతులను ఎంచుకోవలసి వస్తుంది. ధర్నాలు, ఊరేగింపులు, బంద్‌లు, నిరసనలు, 10కె రన్‌లు, కొవ్వొత్తుల ప్రదర్శనలు, మౌన ప్రదర్శనలు... ఇలా ఎన్నో రకాల పద్ధతులు వాడుకలో వున్నాయి. అటువంటి క్రమంలోనే అంతర్జాతీయ స్థాయిలో దినోత్సవాలూ, పక్షోత్సవాలూ, వారోత్సవాలూ, వార్షికోత్సవాలూ, దశవార్షికోత్సవాలూ వంటివి జరుగుతుంటాయి.



కొన్ని అతిముఖ్య అంశాల పట్ల ప్రజల అవగాహనను పెంచుతూ కొన్ని కార్యక్రమాలను నిర్వహించడం అటువంటి కాల ప్రకటనల ఉద్దేశం.

ఈ ఏడాది (2008)ని పారిశుధ్య సంవత్సరం (ఇయర్ ఆఫ్ శానిటేషన్), బంగాళాదుంపల సంవత్సరం (ఇయర్ ఆఫ్ పొటాటో), అంతర్జాతీయ భూగ్రహ సంవత్సరం (ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ ప్లానెట్ ఎర్త్), మండూక సంవత్సరం (ఇయర్ ఆఫ్ ది ఫ్రాగ్), అంతర్జాతీయ మానవహక్కుల అధ్యయన సంవత్సరం (ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ లెర్నింగ్) గానూ ప్రకటించారు. వీటిలో కొన్ని కొంతమందికి విచిత్రంగానూ, వింతగానూ అనిపించినా వేటికవే ప్రాధాన్యత గలవి.

అలాగే 2009ని ఇప్పటివరకూ మూడు ప్రత్యేక అంశాల కొరకు కేటాయించారు. అవి: గొరిల్లా సంవత్సరం (ఇయర్ ఆఫ్ గొరిల్లా) అంతర్జాతీయ రాజీ (సమాధాన) సంవత్సరం (ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ రీకాన్సిలేషన్) అంతర్జాతీయ సహజ పోగుల సంవత్సరం (ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ నేచురల్ ఫైబర్స్)

అంతర్జాతీయ సమాధాన సంవత్సరం - యుద్ధం, అశాంతి, అసహనం, అలజడులతో తల్లడిల్లుతూ నష్టపోతున్న ప్రాంతాల మధ్య సమాధానం నెలకొనడం ఆవశ్యకమని గ్రహించి ఆ దిశలో ప్రయత్నాలు ప్రారంభించడానికి ముందడుగు.

అంతర్జాతీయ సహజపోగుల (తంతువుల) సంవత్సరం - జంతు, వృక్ష జాతుల నుండి తీయబడే పోగులపై అవగాహన పెంచుతూ అంతర్జాతీయ పరిశ్రముల భాగస్వామ్యాన్ని ఆశించడం. తద్వారా సహజ పోగుల సామర్థ్యాన్ని, ఉనికిని అభివృద్ధి పరచడం లక్ష్యం.

కథ

ప్లాస్టిక్ నవ్వు

గనారా

ఆమె ఇల్లు కిలోమీటర్ దూరంలో ఉంది. నడవాలి, శక్తి లేకపోయినా... వడి వడిగా నడిస్తే... చెప్పులు తెగుతాయ్..! ఇప్పటికే రెండుసార్లు షాప్ ముందర చెప్పులు కుట్టే మనిషి రిపేర్ చేశాడు. నాణ్యతలేని చెప్పులైనా ఫ్యాషనబుల్‌గా ఉండాలి...! అంతే...!! అలా ఆ పాలరాతి షాప్‌లో నడుస్తుంటే కస్టమర్స్‌ను ఆకర్షించాలి, దానికి 'నీట్'గా వుండడం అవసరం అంటాడు యాజమాని..! హ్యాండ్ బ్యాగ్ జిప్ ఏనాడో తెగిపోయింది. లోపలి లంగాకు ఎన్ని కుట్లు పడ్డాయో ఎవరికి తెలుసు? తన గుండెకు ఎన్ని గాయాలో... ఎవరికి తెలుసు!. పైకి నవ్వుతూ ఉన్నామా..!! లేదా..!!! చిరునవ్వులు చిందిస్తున్నామా! లేదా!! 'హలో' అని పలుకరిస్తున్నామా! లేదా!

రాధిక రెండు సార్లు గోడగడియారం చూసింది. నాలుగు సార్లు ముంజేతి వాచీని చూసింది. సెకన్లముల్లు తిరుగుతున్నంత వేగంగా నిముషాలముల్లు తిరిగితే?!

ఏమిటో! కాలం కదలడంలేదు. సమయం 8.10 నిమిషాలు. ఇంకా ఇరవై నిమిషాలుంది. తనలో అసహనాన్ని మేనేజర్ గమనిస్తున్నాడు. కస్టమర్స్ ఒక్కొక్కొరుగా వెళ్లిపోతున్నారు... వస్తున్నారు. షట్టర్స్ దించేస్తే బావుండేది.లేబర్ డిపార్ట్‌మెంటువాళ్లు వచ్చి ఎన్నిసార్లు వార్నింగ్ ఇచ్చినా ఏనిమిదికల్లా షాప్ ముయ్యరు. మరో అరగంట అదనపు పని.తాను క్యాష్ క్లోజ్ చేసి బయట పడాలంటే, మరో పదిహేను నిమిషాలు, ఆమెకు జీవితంపై చికాకు కలిగింది. మనిషి అసహనంగా తయారైంది. తనని అందగత్తెఅని ఎందరో అంటూంటారు. పచ్చదనం, పడుచుదనం ఉంటే ఎవరు అందగత్తెలు కాదు?! ఎవరి అందం వారిది... ఎవరి ఆకర్షణ వారిది, భర్తలు అందగత్తెలను ఎంతకాలం ప్రేమిస్తున్నారు?

తాను సిస్టమ్ ముందు కౌంటర్లో కూర్చుంటే ఎంతమంది చొంగలు కార్చటం లేదు!

ఆమెలో చిలిపితనం పోయి చాలా కాలం అయ్యింది. ఆరేళ్ళ కూతురు, ఆ పిల్లను చూసే క్రమంలో తనను తానే నిర్లక్ష్యం చేసుకుంటోంది. ఏదో షాప్‌కు రావాలి కాబట్టి చీరను మార్చుకోవాలి, తలదువ్వాలి, లైట్‌గా పెదవులపై పూతపుయ్యాలి, అంతే..!!

రద్దీ తగ్గినప్పుడు డినామినేషన్ ప్రకారం నోట్స్ సర్దిపెటుకుంటుంది, దానిపై అంకెవేస్తుంది, షార్ట్ రాకూడదు!? వచ్చిందా! తన జీతం తగ్గిపోతుంది, రూ.5, 10 ఫర్వాలేదు! వంద, రెండు వందలు ఐతే ?! ఆ నెల తన ఆగచాట్లు దేవుడికి తెలుస్తాయి! నాలుగువేలు, కాకపోతే మరో ఐదువందలు ఏ మూలకీ?!

పక్కవాటాలో శకుంతల ఆంటి ఉంది, కాబట్టి సరిపోయింది, లేకుంటే తన కూతురు పరిస్థితి ఏమిటి?! షాప్‌నుండి వచ్చే వరకు, పాప స్కూలునుండి వచ్చి మళ్లీ ట్యూషన్‌కు వెళ్లి తాను వచ్చేవరకు అలా గుమ్మంలో ఆడుకోవాల్సిందే...! లేదా రోడ్లపై పిల్లలతో ఆడుకోవాల్సిందే..!!



అందుకే శకుంతల ఆంటి తన పక్కనే ఉండాలని ఎక్కడికి ఇల్లు మారకూడదని వెయ్యిదేవుళ్ళకు మొక్కుతుంది..!

కౌంటర్‌లో కుర్రాళ్లు ఒక్కొక్కరు లైట్ ఆర్పి... ఒక్కొక్కరూ కదులుతూ ఉన్నారు. సెక్యూరిటీ ప్రతీ వారి జేబు చెక్‌చేసి పంపుతున్నారు..! సి.సి.కెమెరాలు రికార్డు ఉండనే ఉంది. అందరూ దొంగలైనట్లు మళ్లీ ఈ చెకింగ్స్..! దొంగ బిల్లులు...!! టాక్స్‌లు ఎగ్గొటి ప్రభుత్వాన్ని మోసం చెయ్యడం లేదూ..!?. అవన్నీ వ్యాపారం లాజిక్స్..! ఏమిటో ఈ గోల..!!

తన కళ్ళు తిరుగుతున్నాయ్..! మంచి నీళ్లు కాసిని తాగింది. సిస్టమ్ క్లోజ్ చేసి, మేనేజర్‌కు నగదు అందించి, బయటపడింది.

ఆమె ఇల్లు కిలోమీటర్ దూరంలో ఉంది. నడవాలి, శక్తి లేకపోయినా... వడి వడిగా నడిస్తే... చెప్పులు తెగుతాయ్..! ఇప్పటికే రెండుసార్లు షాప్ ముందర చెప్పులు కుట్టే మనిషి రిపేర్ చేశాడు. నాణ్యతలేని చెప్పులైనా ఫ్యాషనబుల్‌గా ఉండాలి...! అంతే...!! అలా ఆ పాలరాతి షాప్‌లో నడుస్తుంటే కస్టమర్స్‌ను ఆకర్షించాలి, దానికి 'నీట్'గా వుండడం అవసరం అంటాడు యాజమాని..! హ్యాండ్ బ్యాగ్ జిప్ ఏనాడో తెగిపోయింది. లోపలి లంగాకు ఎన్ని కుట్లు పడ్డాయో ఎవరికి తెలుసు? తన గుండెకు ఎన్ని గాయాలో... ఎవరికి తెలుసు!. పైకి నవ్వుతూ ఉన్నామా..!! లేదా..!!! చిరునవ్వులు చిందిస్తున్నామా! లేదా.!!. 'హలో' అని పలుకరిస్తున్నామా!. లేదా!.

వ్యాపార నాగరికతకు ఈ సంస్కారం అవసరం అంతే! ఇంటికి చేరింది, రెండు పోర్షన్లుంటుంది. ఒక దాంట్లో శకుంతల ఆంటీ ఉంటోంది. తన ఇంటికీ వాళ్లింటికీ గోడ ఒక్కటే అడ్డు. ఆంటీ టీవీ చూస్తూ ఉంది. తన రాకను గమనించి "రామ్మా!" అని ఆప్యాయంగా పిలిచింది. "ఇప్పుడే పడుకుంది" పాపను ఉద్దేశించి అంది. రాధిక నిట్టూర్పు విడిచింది.!!

"ఏమైనా తిందా.. ఆంటీ?!"

"నాతో పాటే భోంచేసింది" అంటూ రాధికకు మంచినీళ్లు అందించింది.

"మీ రుణం ఎలా తీర్చుకోవాలో ఆంటీ!" అని ఇప్పటికి వందసార్లు అని ఉంటుంది. ఇకపై ఆవాక్యం ఉపయోగించకూడదని అనుకుంది రాధిక.

శకుంతల ఆంటీ తన ధర్మంగా భావించి

శకుంతల తుళ్లిపడిలేచింది. ఏదో గ్లాసు విసురుగా గోడకు కొట్టిన శబ్దం. కిందపడి గింగుర్లు తిరిగిన శబ్దం... రాత్రి సమయం 12.30 నిమిషాలయింది. పక్కకు చూస్తే పాప లేచి ఉంది. ఎప్పుడు లేచిందో? కళ్లలో సన్నటి ధార! శకుంతల గుండె ఎవరో పిండినట్లయింది.

"ఏమ్మా! నిద్ర రావడంలేదా?"

"డాడీ.. అమ్మను కొడుతున్నట్లున్నాడు ఆంటీ!"

"లేదమ్మా! ఏదో పిల్లి గ్లాస్ పడేసినట్లుంది!"

"లేదు, నాకు తెలుసు" పాప శకుంతల ఆంటీని వాటేసుకుంది.



పాపను చూస్తోంది. అందుకే మనస్సులో కృతజ్ఞతలు చెప్పుకొంటోంది తను.ఆమె మనవరాలి వయస్సుకూడా తన కూతురు వయసే. అందుకేనేమో ఆంటీ తన పాపను ఆప్యాయంగా చూస్తోంది.

"మీ వాళ్లతో చెప్పమ్మా! ఎంత కాలం పనీపాట లేకుండా.. ఉంటాడు. పోనీ త్వరగా వచ్చి ఇంటిపట్టున ఉండి పిల్లనైనా చూసుకుంటాడా! అదీ లేదు. ఈ జీతంతో అద్దెకట్టి... సంసారం ఎలా నడుపుతున్నావో! రెండేళ్లనుండి చూస్తున్నాను" చనువుగా అనేక సార్లు ఆంటీ అంది. అంతకన్నా వారి మధ్య చర్య ఏముంటుంది?

ఉదయం 9గంటలకల్లా తయారుకావడం, షాపులో డ్యూటీకి వెళ్లడం. వెళ్తూ వెళ్తూ దారిలో పాప కాన్వెంట్‌కు వెళ్లి లంచ్ బాక్సు అందించటం, తన లంచ్ బాక్సుకూడా షాప్‌కు పట్టుకెళ్లడం. సాయంత్రం తిరిగిరావడం.... అంతా రోజూ రొటీన్‌గా జరిగేదే! రాధిక కూతుర్ని భుజాన వేసుకోబోయింది.

"ఉంచమ్మా! నా దగ్గరే పడుకుంటుందిలే! ఎలాగూ అంకుల్ రావడం ఆలస్యం అవుతుందని చెప్పారు. స్నానం చేసి ఏమైనా తిను" అంది శకుంతల ఆంటీ..

చల్లని నీరు తన దేహాన్ని తాకిన వెంటనే తేలిక అనిపించింది. నిరాశ - నిట్టూర్పులు తన జీవితానికి మిగిలాయి. కొళాయి తిప్పి ఎవ్వరికీ కనిపించకుండా ఆ శబ్దంలో అనేకసార్లు ఏడ్చింది. ఎంతో కన్నీరు అలా డ్రైన్‌లో కల్సిపోయింది. ఏడ్చినా ప్రయోజనం ఏముంది? ఎంతకాలం తను కన్నీరు కార్చగలదు. అతను మారడు, ఉద్యోగ ప్రయత్నం చేయడు. వ్యాపారం గురించి ఆలోచనలు చేస్తాడు. పెట్టుబడి ఎక్కడిది? ఖాళీగా తిరగటం, స్నేహితులతో కలిసి చిన్న చిన్న వ్యసనాలు... ప్రస్తుతం గడుస్తుందన్న ధీమా! ఎప్పటికైనా మంచి పొజిషన్‌లోకి వస్తాననే గాలిమేడలు. మగవాడికుండే ఈర్ష్యాద్వేషంలో తక్కువేమీలేదు. అద్దం ముందు తనను తను చూసుకుంది. నవ్వుకుంది. ఈ రంగు, రూపు ఇలాగే కాపాడుకోవాలి. లేదంటే షాపులో ఆ సీటు మార్చి సేల్సులో పెడతారు. గంటలకొద్దీ నిలబడాలి. ఈ తిండికి అంతటి బలం ఎక్కడిది? కస్టమర్‌తో ప్రొడక్టు కొనిపించే విధంగా లౌక్యంగా వ్యవహరించాలి. ఎవ్వరైనా కాస్త విపరీతంగా మాట్లాడినా సహించాలి. లోలోన ఏడ్వాలి. వ్యక్తిత్వం చంపుకుని జీవించాలి. సెక్సువల్ హెరాస్‌మెంట్ అదో చట్టం! ఎవ్వరికోసం? ఏ చట్టం కూడా తమ వ్యక్తిత్వాన్ని నిలబెట్టలేవు. మౌనరోదన!

కుక్కర్ విజిల్ రావడంతో ఆకలి ఒక్కసారిగా గుర్తుకు వచ్చింది. వేడిగా తినాలి. మధ్యాహ్నం కూరలు, ఐనా రైస్ వేడిగానే ఉందికదా! ఆకలి రుచెరుగదు, నిద్ర సుఖమెరుగదు అని ఆబగా తిన్నది. అతనికి ఉందో లేదో కూడా చూడలేదు.. అసలా ఆలోచనే రాలేదు. అన్నం గిన్నె చూసింది, సరిపోదు. అలసటగా లేచింది. కుక్కర్ ఫెట్టి మంచం దగ్గరకు చేరింది. అంతే అలా వాలిపోయింది.

***

శకుంతల తుళ్లిపడిలేచింది. ఏదో గ్లాసు విసురుగా గోడకు కొట్టిన శబ్దం. కిందపడి గింగుర్లు తిరిగిన శబ్దం... రాత్రి సమయం 12.30 నిమిషాలయింది. పక్కకు చూస్తే పాప లేచి ఉంది. ఎప్పుడు లేచిందో? కళ్లలో సన్నటి ధార! శకుంతల గుండె ఎవరో పిండినట్లయింది.

"ఏమ్మా! నిద్ర రావడంలేదా?"

"డాడీ.. అమ్మను కొడుతున్నట్లున్నాడు ఆంటీ!"

"లేదమ్మా! ఏదో పిల్లి గ్లాస్ పడేసినట్లుంది!"

"లేదు, నాకు తెలుసు" పాప శకుంతల ఆంటీని వాటేసుకుంది.

"అమ్మ పైకి ఏడవదు!" పాప వెక్కి వెక్కి ఏడ్చింది.

అప్రయత్నంగా ఆంటీ కళ్లలో నీళ్లు తిరిగాయి. తను బద్దబాధలు కళ్లముందు నిలిచాయి. ఏ తరం మగాడైనా ఒక్కటే! ఆధిక్యత, అహంభావం ఒక రూపంలోంచి మరో రూపంలోకి అంతే!

దిగువ మధ్య తరగతి మహిళ, కూలిపనికి పోలేక పోయింది. పస్తులు ఉండలేక అల్లాల్లాడింది. తన పిల్లలకు తనలాంటి గతి పట్టకూడదని నాలుగు అక్షరం ముక్కలు నేర్పించింది. అందుకు ఫలితం ఇదా! షోరూంలో బొమ్మల్లా మారిపోతున్నారు. దౌర్జన్యానికి బలౌతూనే ఉన్నారు! రాధిక, శకుంతల, పాప ఆ నిశిరాత్రిలో మౌనంగా రోదించారు.

నవ్వుల్ - పువ్వుల్

మతిమరుపు

భర్త: ఏమోయ్! నా బూట్లు ఎక్కడున్నాయో కాస్త వెతికిపెట్టు.

భార్య: సర్సరి. మీ కాళ్లకే వున్నాయ్‌గా.

భర్త: హ్హా..హ్హా...భలే దానివే. నువ్వు చెప్పకపోతే నేను బూట్లు లేకుండానే ఆఫీసుకు వెళ్లిపోయేవాణ్ని.

తుప్పు

పేషెంట్: డాక్టర్ నిన్న నాకు ఐరన్ పిల్స్ ఇచ్చారుకదా. వాటి గురించి మీకు ఫిర్యాదు చేయడానికొచ్చాను.

డాక్టర్: ఏమైంది?

పేషెంట్: నిన్న వర్షం వస్తే వాటిని తీసి బయట పెట్టాను. అవి తుప్పు పట్టాయి డాక్టర్.

\- భవాని, నరసరావు పేట.

మీరూ జోక్స్ పంపాలనుకుంటున్నారా!
మరైతే మా చిరునామా:
నవ్వుల్-పువ్వుల్, ఆదివారం అనుబంధం,
ప్రజాశక్తి,స్ట్రీట్ నెం.1, అశోక్ నగర్,
హైదరాబాద్.

మనసా.. తెలుసా?

హిప్నో కమలాకర్
ఫోన్ నెం:9390044031

చదవాలని వున్నా...

నేను ఇంటర్ ఫెయిల్ అయ్యాను. నాకు చదువు మంచిగా రాదు. చదువుకోవాలని చాలా కోరిక ఉంటుంది. చదవలేకపోతున్నాను. నాలో ఏటాలెంట్ ఉందో తెలియదు. ఆలోచనలు ఎక్కువగా వస్తాయి. తల చాలా నొప్పిగా ఉంటుంది. నాకు ఏ పని చేయాలన్నా భయం వేస్తుంది. దయచేసి దీనికి పరిష్కారం చెప్పగలరు?

-శ్యాంకుమార్ - మంచిర్యాల.

పదవతరగతి పాస్ అయ్యావు కాబట్టి నీవు ఇంటర్ చదివావు. నీలో పవర్ ఉండడం వల్లే చదవగలిగావు. పరీక్ష పోయిందని బాధపడుతూ కూర్చోక ఎందుకు పోయిందో తెలుసుకొని దానికి తగిన విధంగా చదువుకో. నీలో ఏ టాలెంట్ ఉందో పరిశీలించకో! అనవసరంగా ఆలోచిస్తే ఎవరకైనా తలనొప్పి వస్తుంది. భూమి అట్టడుగు పొరల్లో మసులుతున్న లావా మాదిరిగా మీ శక్తి మీలోనే దాగివుంది. పూర్తి విశ్వాసంతో మీ శక్తిని ఉపయోగించండి. మీ గురించి మీరే ఆలోచించుకోవాలి. మీ శక్తిపై మీకే సరయిన విశ్వాసం ఉండాలి. మీ భావాల పట్ల బలహీనతలను విడిచి పెట్టండి, ఆత్మవిశ్వాసంతో ముందుగా రండి. చదవాలనే కోరికను బలంగా పెంచుకోండి. అప్పుడు బాగా చదవగలరు. అవసరమైతే కౌన్సెలింగ్ సైకోథెరపిస్టుని కలవండి.

నాకోసం సమయం కేటాయించడే

నాకు పెళ్ళయి ఆరునెలలు అవుతుంది. నా భర్త ఒక మంచి కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. తను నాతో కనీసం ఒకగంట కూడా సమయం కేటాయించలేడు. ఇంటికి వచ్చేసరికి అర్ధరాత్రి దాటుతుంది. ఏమన్నా అంటే 'ఇప్పుడు సంపాదించలేకపోతే ఎప్పుడు సంపాదిస్తాను' అని వాదిస్తున్నాడు. నాకు జీవితం అంటేనే విరక్తిగా వుంది. సలహా ఇవ్వగలరు?

ఒక సోదరి

ఎప్పుడూ సంపాదన గురించే ఆలోచించడం అంత మంచిది కాదు. భవిష్యత్తులో వ్యక్తిగత, సామాజిక సమస్యలు వస్తాయి. పని సమర్ధవంతంగా చెయ్యడమే ముఖ్యమని మీ భర్తకి తెలియజేయండి. కుటుంబ సభ్యులతో కొంత సమయం గడపడం వల్ల మరింత సమర్ధవంతంగా పని చేయవచ్చుని చెప్పండి. ఎప్పుడు పని చేస్తూ ఉన్నా ఆరోగ్యం దెబ్బతింటుంది. మీరే ఒక ప్రణాళిక రూపొందించి ఇవ్వండి. వారానికి ఒకసారి సినిమా-పార్కు ఎక్కడికైనా వెళ్లడానికి ప్లాన్ చేసుకోండి. ఆరు నెలలకోసారి టూర్ ప్రోగ్రామ్ చేసుకోండి. మీ పెద్దవాళ్ళతో చెప్పించండి. వినకపోతే ఫ్యామిలీ కౌన్సెలింగ్‌కి వెళ్లండి.

మాట్లాడాలంటే సిగ్గు

నేను డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాను. నేను బాగా చదువుతున్నా ఎవరితో మాట్లాడుతున్నా వాళ్ళ ముఖం చూసి మాట్లాడలేకపోతున్నాను. ఆఖరికి స్నేహితులు కూడా 'ఏంటి పెళ్ళికూతురులా సిగ్గుపడుతున్నావు?' అని ఎగతాళి చేస్తున్నారు. దానితో ఎక్కడికైనా వెళ్ళాలంటే భయపడుతున్నాను.

రాజు, పీలేరు.

మీ మీద మీకు ఆత్మవిశ్వాసం లేకపోవటడం వల్ల, నేను సరిగ్గా మాట్లాడలేకపోతున్నాననే ఆత్మన్యూనతాభావం ఉండడం వల్ల అలా జరుగుతుంది. మీపై మీరు ఉన్నత భావాలను ఏర్పరచుకునే ప్రయత్నం చేయండి. మీ మనోభావాలను, ఆర్ధికపరమైన చిక్కులు, మీ వ్యక్తిగత విషయాలు, మీరేంచేస్తున్నారు, ఏం మాట్లాడుతున్నారు. వంటి అంశాలను పరిశీలించండి. మీరు అమూల్యమైనవిగా భావించే విలువలు, ప్రాధాన్యం ఏమిటి? నెగిటివ్ అంశాలేమిటి? తెలుసుకోండి. మీ దగ్గర వ్యక్తులను మీలో వచ్చే చిన్న మార్పులను పసిగట్టి చెప్పమనండి. మీ పట్ల మీ అభిప్రాయాలను మీరే స్వయంగా ఏర్పరచుకోండి. పాజిటివ్ ఆలోచనలు పెంచుకోండి. మంచి పుస్తకాలను చదవడం వలన విషయావగాహన పెరుగుతుంది. ఎదుటివారి ముఖం చూస్తూ మాట్లాడడానికి ప్రయత్నిస్తూ ఉండండి. మీ సహనమే మిమ్మల్ని బాగా మాట్లాడేలా చేస్తుంది. అవసరమైతే కౌన్సెలింగ్ సైకాలజిస్టుని కలవండి.

ఏం చేసినా అపజయమే

డిగ్రీ పూర్తి చేశాను. ఏది చెయ్యడానికి ప్రయత్నం చేసినా నాకు అపజయమే ఎదరవుతోంది. అందరూ నన్నే తిడుతున్నారు. ఏం చెయ్యాలో అర్ధంకాక జీవితం మీదే విరక్తి వస్తుంది. నాకు సలహా చెప్పగలరు.

సునీల్, కాకినాడ.

విజయం ఏ ఒక్కరి సొత్తూ కాదు. విజయసూత్రాలను తెలుసుకుంటే ఎవరైనా సరే విజయం సాధించవచ్చు. మీరు డిగ్రీ చదివి పాస్ అయ్యారు. కాబట్టి మీలో చక్కని శక్తి, సామర్థ్యాలున్నాయి. ఏవి సరిగ్గా తెలుసుకోకుండా పనిచేస్తే అపజయమే ఎదురవుతుంది. మీరు ముందు ఏమి చేయగలరో తెలుసుకోండి. మీ జీవితమనే విమానానికి మీరే పైలెట్. దానిపట్ల అవగాహన ఏర్పరచుకొంటూ మరింత సునిశితంగా పరిశీలిస్తే మీరు ఉపయోగించుకోకుండా వదిలేసిన కొన్ని శక్తులు మీకు కనిపిస్తాయి. వాటిని పైకి తీసి మిమ్మల్ని విజేతగా తీర్చిదిద్దాలనుకుంటే, మీ నెగటివ్ నమ్మకాలను పాజిటివ్ నమ్మకాలుగా మలుచుకుంటే విజయం మీదే.!.

సమ్‌థింగ్ స్పెషల్

చిన్ని ప్రపంచంలో ఎన్ని ఆటుపోట్లో



అప్పుడప్పుడు పేపర్లలో, టీవీలో తమాషా వార్తలు చూస్తుంటాం. 'అడుగున్నర టీనేజీ అమ్మాయి', '73 సెంటీమీటర్ల అబ్బాయి'...వంటివి. ఆ వార్త చదివిన, చూసిన కాసేపు మనల్ని మనం మర్చిపోతాం. పూర్తిగా వాళ్ల గురించే మన ఆలోచనలన్నీ తిరుగుతాయంటే ఆశ్చర్యంలేదు. "అసలు అంత చిన్నగా వున్నారుకదా. వాళ్ల జీవితం ఎలా వుంటుంది? వాళ్లు ఉపయోగించే వస్తువులు ఎలా వుంటాయి? చిన్ని చిన్ని బట్టలు, చెప్పలు... ఒకటేంటి! ప్రతిదీ చిన్నది చాలేమోకదా. ఎంత రద్దీగా వున్న బస్సెక్కినా ఇంత చోటు చాలు. హాయిగా కూర్చోవచ్చు. రజనీకాంత్ సినిమా రిలేజైన రోజే ఫస్ట్ షో టికెట్లు సంపాదించొచ్చు (తోసుకుంటున్న జనాల కాళ్ల మధ్యలోంచి దూరి). స్కూలుకు లేటుగా వెళ్లినా టీచర్‌కి కనిపించకుండా బెంచీల కిందనుంచి వెళ్లిపోయి దర్జాగా కూర్చోవచ్చు..." ఇలా ఏవేవో అనిపిస్తాయి. కానీ వాళ్లకూ ఇబ్బందులుంటాయనీ, వాళ్ల మనసూ మనలాగే మామూలుగా స్పందిస్తుందని, వారు కూడా తమను ప్రేమించే పడతికోసం పరితపిస్తారని, పెళ్లి చేసుకోవాలనుకుంటారని, తమ పిల్లలు పెరిగి ప్రయోజకులైతే చూసి మురిసిపోవాలనుకుంటారని తెల్సా! అలాంటి కేరళ కుర్రోళ్ల గురించినదే ఈ కథనం.

భువనచంద్రన్‌ది మూడు పదుల వయసు. అయితేనేం ఎత్తు మాత్రం మూడడుగులే. అతను స్కూల్లో చదువుకునేటప్పుడు తోటి పిల్లలందరికంటే చిన్నగా వుండేవాడు. ఏదైనా చెట్టుకి తాళ్లు కట్టుకొని...వాటిని పట్టుకుని వేళ్లాడితే పొడవు పెరుగుతారని కొందరు నేస్తాలు చెప్పారు. దాంతో ఓరోజు తన మిత్రుడిసాయంతో పెరట్లో చెట్టుకి తాళ్లు కట్టాడు. తర్వాత వాటి చివరన రబ్బరు రింగులు కట్టాడు. వాటిని పట్టుకొని రోజుకు కాసేపు వేళ్లాడసాగాడు. అలా కొన్ని రోజులు గడిచినా తన ఎత్తులో మాత్రం కూసింత తేడా కూడా రాక విసిగి వదిలేశాడు. కానీ ఓరోజు సర్కస్ వాళ్లు చేసినట్టు ఆ రబ్బరు రింగుల్లోంచి దూరి వచ్చే ప్రయత్నం చేసి వాటిలో ఇరుక్కుపోయాడు. ఇదేదో అతను కావాలని ఫీట్ చేస్తున్నాడనుకున్న ఇరుగుపొరుగు కూడా చప్పట్లు చరిచి నవ్వసాగారు. కానీ ఇతనికి గొంతు దగ్గర బిగుసుకుపోయి మాట రావడం కూడా కష్టమైపోయింది. ఇది గమనించిన పక్కింటతను ఎలాగో భువన్‌ను విడిపించాడనుకోండి. అయితే ఆ తర్వాత భువన్‌కు ఒక విషయం మాత్రం స్పష్టంగా తెలిసింది. వ్యాయామాలు చేసినంత మాత్రాన ఎత్తు పెరగోదని. డాక్టర్లు కూడా అదే చెప్పేశారు. ఈ తాడు ఐడియా ఇచ్చిన స్నేహితుడుకు తర్వాత భువన్ చీవాట్లు పెట్టాడనుకోండి. ఇంతేనా! భువన్‌కి ఇలాంటి చేదు అనుభవాలు చాలానే వున్నాయి. ఓరోజు క్లాసులోకి టీచర్ వచ్చారు. పిల్లలంతా 'గుడ్ మార్నింగ్ టీచర్' అంటూ లేచి నిలబడ్డారు. అప్పుడు మనవాడు కిందకి దిగి నిలబడడానికి కాళ్లు నేలను తాకేవి కావు. ఎలాగో తంటాలు పడి కిందకి దిగేసరికి క్లాసులో పిల్లలంతా కూర్చున్నారు. టీచర్ అప్పుడు దగ్గరకొచ్చి 'నువ్వు కూర్చునే గుడ్‌మార్నింగ్ చెప్పు' భువన్ అన్నారు.

అందరిముందు అలా అన్నారని అప్పుడు పాపం భువన్ ఎంతో ఫీలయిపోయాడు.

అజయ్ కుమార్ అప్పుడు పదవ తరగతి చదువుతున్నాడు. స్కూల్లో ఏదైనా సమస్య వచ్చినప్పుడు విద్యార్థులు ప్రదర్శనలు చేయడం సహజమేకదా. అలా జరిగినప్పుడు అజయ్‌ని మాత్రం రానిచ్చేవారుకాదు. ఎందుకంటే కాళ్లకు, చేతులకు అడ్డువస్తాడని. తోటి పిల్లలు కోపంగా అజయ్ కాలర్ పట్టుకుని ఎత్తుకెళ్లి పక్కకు నిలబెట్టేవారు. అప్పుడు ఫేస్ చూడాలి! ఎంతో బాధపడేవాడు.

శరీరం చిన్నదైనా మనసు పెద్దదే

కొచికి 30 కిలోమీటర్ల దూరంలో వున్న జనసేవ శిశుభవన్‌లో వున్న ఇలాంటి వారందరికీ చేదు అనుభవాలు ఎన్నో వున్నాయి. అసలు ఈ పొట్టి కుర్రాళ్లంతా శిశుభవన్ రావడం కూడా విచిత్రంగానే జరిగింది. తొమ్మిదిమంది కలిసి 'జనసేవ కలైవేది'ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ ట్రూపువాళ్లంతా కలిసి రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలిచ్చేవారు. ఎప్పటిలాగే శిశుభవన్‌లోని అనాథపిల్లల ముందు ప్రదర్శన ఇవ్వడానికొచ్చారు (2005లో). అక్కడ ఆడారు. పాడారు. గెంతారు. మొత్తం మీద తమ చేష్టలతో పిల్లలను నవ్వించారు. ఈ ప్రపంచంలో తమకెవ్వరూ లేరన్న విషయాన్నే మర్చిపోయేలా చేశారు. అందుకేనేమో ఆ పసివాళ్ల మనసులు గెల్చుకున్నారు. ఆ చిన్నారులు వీళ్ల దగ్గరకెళ్లి తమను ఆప్యాయంగా అక్కున చేర్చుకోమని వేడుకున్నారు. అంతవరకు తాము కోల్పోయిన ఆప్యాయతను, ప్రేమను ఈ మరుగుజ్జు మిత్రులను అందించమని కోరుకున్నారు. ఇది గమనించిన అనాథాశ్రమ నిర్వాహకుడు ... పిల్లలకోసం వీరిని కూడా అక్కడే వుండమని కోరాడు. ఇంక అప్పటి నుంచి ఆవాసం...ఆహారం...అన్నీ అక్కడే. బయట ప్రదర్శనలకు మాత్రం రాష్ట్రం మొత్తం చుట్టివస్తుంటారు. రెండుగంటల పాటు ఇచ్చే ప్రదర్శనలో ఆడతారు. పాడతారు. నవ్విస్తారు. అలా తమ జీవికకు కావాల్సిన డబ్బు సంపాదించుకుంటుంటారు.

ప్రయాణం పెద్ద సమస్యే

కానీ ఈ మరుగుజ్జుతనం వల్ల సమస్యలకేం కొదవలేదు. ఉదాహరణకు బస్సులు, రైళ్లు ఎక్కాలంటేనే పెద్ద సమస్య. ఎలాగో కష్టపడి బస్సు ఎక్కారే అనుకోండి. సరిగ్గా పావుగంట నిలబడేసరికే కాళ్లు పీకుతాయి. అలసిపోతారు. కూర్చోవాలనిపిస్తుంది. కొంతమంది వీరిబాధలు చూచి లేచినిలబడి సీటిచ్చినా చాలామంది వీరిని చూసినా చూడనట్టే వ్యవహరిస్తారు.



ఇంక రైలు ప్రయాణం సంగతి! రైల్లో సీటు దొరికితే సరి. సమస్యేం వుండదు. బాగా రద్దీగా వుంటేనే గొడవల్లా. అసలు వారిని ఎక్కనివ్వరు. ఎవరొచ్చి మీదపడతారో, తొక్కుతారో అర్థంకాదు. సరిగ్గా నాలుగడుగుల ఎత్తు వుండే బాబిష్ ఇదే చెప్తాడు.

వెక్కిరింపులు...వేధింపులు మామూలే

ఇంక మామూలు జనాలు వీరిని చూసి ఏడిపించడం అంటారా! మామూలే. 'ఒంటరిగా కనిపిస్తే చాలు. పేర్లు పెట్టి ఏడిపిస్తారు. ఎగతాళి చేస్తారు. అదే మేమంతా గుంపుగా వుంటే మాత్రం కాస్త జాగ్రత్తగా వుంటారు. కానీ ఒక్క ఎత్తులో మినహా మిగతా అన్ని విషయాల్లో... మేం కూడా వాళ్లలాగే మామూలు మనుషులమని వారు గుర్తించరు' అంటాడు అజయ్.

ఆ అదృష్టం కొందరికే

శరీరం పెరగకపోయినా వయసు పెరుగుతూనే వుంటుందికదా. దానికి తగ్గట్టే వారి మనసులు కూడా తీయని ఊహల్లో విహరిస్తాయి. మామూలు వాళ్లకు లాగే వారు కూడా పెళ్లి చేసుకోవాలని, పిల్లల్ని కనాలని ఆశపడతారు. కానీ అలా జరగడం చాలా కష్టం. తొమ్మిదిమంది సభ్యులున్న వీరి బృందంలో ఇద్దరికి మాత్రమే పెళ్లయింది. ఆ అదృష్టవంతులు ఎవరంటే ముబాష్, అజయ్. ఆశ్చర్యం ఏంటంటే నాలుగడుగుల ఎత్తుండే అజయ్‌కి నలభైరెండేళ్లు. అయితే అతను పెళ్లాడిన ముప్పైరెండేళ్ల సీనా మాత్రం ఆరు అడుగుల ఎత్తు వుంటుంది. మరో తమాషా ఏంటంటే వీరిద్దరు నివసించే ప్రాంతంలో సీనా అందరికంటే ఎత్తుగా వుంటే, అజయ్ అందరికంటే పొట్టిగా వుంటాడు. తమ జంటను చూచి అందరూ నవ్వుతారంటాడు అజయ్. కానీ వీళ్ల పెళ్లి జరగడానికి మాత్రం అజయ్ ఫ్రెండ్ కుమార్ చాలా సాయం చేశాడు. కుమార్ భార్య స్నేహితురాలు సీనా. కుమార్ ద్వారా అజయ్ పెళ్లి ప్రస్తావన సీనాకు చేరింది. అంత పొడవాటి అమ్మాయి కాకపోయినా ఎవరో ఒకరు తనను పెళ్లిచేసుకుంటే చాలనుకున్న అజయ్‌ను వివాహమాడడానికి సీనా అంగీకరించడంతో కథ సుఖాంతమైంది. అతనేమో నాలుగడుగులు. ఆమేమో ఆరడుగులు. మరి ఇద్దరికీ ఎలా!? అన్న సందేహం కలుగుతుంది ఎవరికైనా. 'నా కాళ్లూ చేతులు మాత్రమే పొట్టిగా వుంటాయి. సంసారం చేయడానికి అవేమీ అడ్డు కాదు' అంటాడు అజయ్. మొత్తంమీద వారికి ఇద్దరు పిల్లలు. బృంద, గంగ. ఒకరికి మాత్రం అజయ్‌లానే మరగుజ్జుతనం వచ్చింది.

అదృష్టం అలా తలుపు తట్టింది

వినయన్ దర్శకత్వంలో రూపొందిన 'అద్భుత ద్వీప' అనే చిత్రం వారి జీవితాలనే మార్చేసింది. ఈ చిత్రం 2005లో విడుదలైంది. ప్రముఖ ఆంగ్ల కథ 'గలివర్స్ ట్రావెల్స్' ఆధారంగా ఆ చిత్రాన్ని రూపొందించారు. వామనపురి అనే ద్వీపంలో ఈ కథంతా నడుస్తుంది. అందులో అంతా 3 అడుగుల పొడవుంటారు. అయితే ఒక శాపం వల్ల మహిళలు మాత్రం మామూలుగా అంటే పొడవుగా, అందంగా వుంటారు. ఇంతకీ కథానాయకుడెవరనుకున్నారు?! వుండా పక్రు. ఇతనే రాజకుమారుడు. ఈ చిత్రానికి 300 మంది పొట్టివారు అవసరం. అందుకోసం దర్శకుడు వినయన్ కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రకటనలు ఇచ్చాడు. ప్రకటన చూసి స్పందించి వచ్చిన వారిలోంచి ఎంపిక చేసుకోడానికి ఆరునెలలు పట్టింది. అయితే తమాషాగా 'జనసేవ కలైవేది' ట్రూప్‌లోని తొమ్మిదిమందీ సెలక్ట్ అయ్యారు.

సినిమా సెట్‌లోకి వెళ్లిన భువనచంద్రన్‌కు మొదట నోట మాట రాలేదు. మరి తనకంటే పొట్టివాళ్లు అంతమంది వున్నారు అక్కడ. "వాళ్లందరితో మాట్లాడాక...కష్టసుఖాలు పంచుకున్నాక ... నేను ఒంటరిని కాను. నాలాంటివాళ్లు చాలామంది వున్నారు" అని

తెలుసుకున్నానంటాడు భువన్.

ఇరవైరెండేళ్ల సానల్ జోస్ నాలుగడుగుల ఆరంగుళాల ఎత్తుంటాడు. అతను తనకంటే చాలా చాలా పొట్టివాళ్లను ఎందరినో చూశాడు. "నేను చూసిన కొందరు మగవాళ్లకు కనీసం నడవడం కూడా కష్టమే. కొందరికైతే వీపు గోక్కోడానికి కూడా కుదరదు. చేతులు అంత పొట్టిగా వుంటాయి. వాళ్లకంటే నేను చాలా అదృష్టవంతుడిననుకోవచ్చు' అంటాడు.

"300 మంది పొట్టివాళ్లు ఒకరినొకరు చూసుకొని ఒకింత ఉత్కంఠకు గురయ్యారు. భారతదేశంలో అంతమంది పొట్టివాళ్లున్నారని నమ్మలేకపోయారు. తల ఎత్తకుండా తొలిసారిగా మాట్లాడానని తర్వాత ఒకతను నాతో చెప్పాడు. అనేక వారాలపాటు వారిని సన్నిహితంగా పరిశీలించే అవకాశం రావడంతో వారి మనసేంటో తెలిసింది. వారు పసిపిల్లల వంటివారు. వారికి భావావేశాలు ఎక్కువే. ఊరకే కోపం వస్తుంది. ఇట్టే ఏడ్చేస్తారు కూడా. అదేసమయంలో తిరగబడతారుకూడా" అంటారు దర్శకుడు వినయన్.

మరుగుజ్జుల సంఘం

మొత్తం మీద 'అద్భుత ద్వీప్' విజయం సాధించడంతో అందులో నటించిన పొట్టివారికి మంచే జరిగింది. వారిలో 20 మందికి పెళ్లిళ్లు కుదిరాయి. ఆ సినిమా చూశాక ... వారు ఎత్తులో మాత్రమే చిన్నవారని... అంతకు మించి వారిలో లోపమేం లేదని తెలుసుకున్న అమ్మాయిలు వారిని పెళ్లి చేసుకోవడానికి ముందుకొచ్చారు.

2005 ఆగస్టు 18న కేరళలోని పొట్టివాళ్లంతా కలిసి ఒక సంఘంగా ఏర్పడ్డారు. కాకపోతే దీని అధ్యక్షుడు జోస్ మవేలి మాత్రం మామూలు పొడవు వుంటాడు. 400 మంది సభ్యత్వం పుచ్చుకున్నారు. ఇంతకీ వీరి డిమాండ్ ఏంటంటే... 'నాలుగు అడుగుల ఆరు అంగుళాల వారిని కూడా వికలాంగుల జాబితాలో చేర్చాలి' అనేది. ఇంకా 'మేం శారీరకంగా వికలాంగులం కాదు. కానీ అదే సమయంలో అవునని కూడా చెప్పాలి. అందరితో కలిసి ప్రయాణం చేయడం కష్టం. పైగా ఉద్యోగాలు సంపాదించడం అంత సులభం కాదు. అందుకే సహాయం కావాలి" అని.

✠









కొత్త పుస్తకాలు

పోరుబాట పట్టిన 'కంచిమేకలు'

దాదాపు నలభై దాకా కథలు రచించిన శిరంశెట్టి కాంతారావు 18 కథల్ని "కంచి మేకలు" పేరుతో ఈ సంపుటి తెచ్చారు. అష్టాదశ పురాణాలు, అష్టాదశ మహా భారత పర్వాలు లాగే ఈ ఆధునిక భారతంలోని అట్టడుగు జీవుల ఆక్రందనలు, శ్రమజీవుల కన్నీళ్లను కథాంశాలుగా కవి అక్షరీకరించిన తీరు ప్రశంసనీయం. తన తల్లిదండ్రులైన అనంతయ్య, పిచ్చమ్మ గార్లకు అంకితంగా రాసిన ఈ కథాసంపుటికి అప్పల్నాయుడు, మేడిపల్లి రవికుమార్ ముందుమాటలు రాశారు. కథలపై చక్కటి విశ్లేషణాత్మక సూచనలు చేశారు. కథా నిర్మాణంలో శీర్షికలకు కూడా అధిక ప్రాధాన్యం ఉంటుంది. కథ ఆలోచన రేకెత్తించేది. ఇతివృత్తం ఎప్పుడూ వర్తమాన సామాజిక – సాంఘీక అంశాల్ని ఎంపిక చేసుకోవాలి. కథా వస్తు ఎంపికలో ఎన్నెన్ని వైవిధ్యాలు చూపారో, కథాశిల్పంలో కూడా అంతే వైవిధ్యం చూపాలి. మంచి కథకునికి వస్తు, శిల్పాల సమన్వయం చాలా అవసరం. కథానికకు ఎత్తుగడ ప్రాణం లాంటిది. కథకుడు చేసే ఏ వర్ణన అయినా వస్తు స్వభావాన్ని ఆవిష్కరించాలి. కథలో ఒక తుపాకి వర్ణించబడితే, కథ ముగిసేలోగా అది ఒక్కసారైనా పేలాలంటాడు ప్రపంచ ప్రఖ్యాత కథకుడు చెకోవ్. ఆ దశగా వర్ణన తీసుకోవాలి.



రచయిత : శిరంశెట్టి కాంతారావు
పేజీలు : 237, వెల : 100/-,
ప్రతులకు : కవి, 1-1- 177, శ్రీనివాసపురం కాలనీ,
పాత పాల్వంచ, ఖమ్మంజిల్లా - 507115.
ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచీలు.

ప్రపంచంలో ఎక్కడైనా, ఏదేశంలోనైనా దాని అభివృద్ధి, సంస్కృతి, నాగరికత వంటివన్నీ ఆయా దేశ ప్రజల శ్రమ శక్తిమీద ఆధారపడి ఉంటాయి. శ్రమ జీవుల్లోంచే 'శిరంశెట్టి', ఆయన సిరా వచ్చాయి కనుకే దాదాపు ఒక డజను కథలు అద్భుతంగా ఉన్నాయి. తన కలాన్ని ఆ జీవితాల చుట్టూ అల్లాడు. రవికుమార్ అన్నట్టుగా "కలం నుంచి రాలిన ప్రతి అక్షరం వర్తమాన సామాజిక జీవిత శకలాన్ని సజీవంగా ఆవిష్కరిస్తుంది". రచన పత్రికలో ప్రచురితమైన (పేజీ92) కథ నేటి ఆధునిక జీవన శైలికి భిన్నమైన ఇతివృత్తం. "తమసోమా జ్యోతిర్గమయా"... భాష కూడా చాలా క్లిష్టతగా ఉంది. వాడుక భాషతో రాస్తే బాగుండేదేమో? వందేళ్ల తెలుగు కథా ప్రపంచంలో శ్రీపాద, చాసో, కొకు, రావిశాస్త్రి, బీనాదేవి, కాళీపట్నం రామారావు లాంటి వాళ్లే అసంఘటిత శ్రామికజన పక్షం వహించి కథలు రాశారు. 60 సంవత్సరాల భారతావనిలో రోజుకు 20 రూపాయలు కూడా సంపాదించలేని వారు 68 శాతం ఉన్నారంటే ఆశ్చర్యంకాదు, సిగ్గుచేటు. రెండు పూటలా భోజనం లేని స్వరాజ్యం దేనికి? జి.డి.పి 9శాతం, చంద్రయాన్ ప్రయోగాలు, అణు ఒప్పందాలు, బడ్జెట్ అంకెల గారడీలు, విశ్వకోటీశ్వరుల్లో భారతీయులు... లాంటి సొల్లు కబుర్లు ఆకలితో మండే గుండెలకు ఏం ప్రయోజనం కల్గిస్తాయి.

పూర్వం మన తెలుగు కథలన్నీ ఎక్కడ పుట్టినా, చివరకు కంచికి చేరేవి. కథెప్పుడూ కంచికి చేరకూడదు. మనల్ని ఆలోచింపచేయాలి. సమాజ గతి మార్పుకు దోహదం చేయాలి. ఈ స్వభావంతో ఆధునికత సంతరించుకొన్న కథ మనతో.... మమేకం కావాలి. సంఘర్షణా శక్తికి ప్రేరణ ఇవ్వాలి. ఆదిశగా కంచిమేకలు, పెరువనం, ఊరు పిలుస్తోంది, గరిక పోచలు, వ్యామోహం లాంటి కథలు పాఠకుణ్ణి ఖచ్చితంగా కదిలించి కర్తవ్యం, కార్యోన్ముఖుణ్ణి చేస్తాయి... అన్యభాషలోకి అనువాదయోగ్యం గల కథాంశాలు. ప్రపంచీకరణ దుష్ఫలితాలు ఎంత దారుణంగా వుంటాయో ఈసంపుటిలో గల దాదాపు అన్ని కథల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా కవి చెప్పే తీరు ప్రశంసనీయం.

ఈరోజు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నవి రెండు ప్రధాన సమస్యలు. 1. ప్రపంచీకరణ, 2. మతోన్మాదం. ఫుట్‌పాత్ వ్యాపారి నుండి విలాసవంతమైన జీవితాన్ని స్టార్ హోటల్లో గడిపే దేశీయులు, విదేశీయుల్ని సైతం (ముంబాయి సంఘటనలు) మతోన్మాదాన్ని పట్టి పీడిస్తోంది. టైటిల్ కథ "కంచి మేకలు" అద్భుతమైన కథే – కానీ రసూల్ మియా తన భార్యతో మాట్లాడే భాష హిందీలోనూ, లేదా ఉర్దూ బాషలోనూ మాట్లాడిస్తే బాగుండేది. భాష చాలా అవసరం కదా! వర్ణన, వస్తువు ప్రసంశనీయంగా ఉన్నా భాష కృత్రిమంగా అనిపిస్తుంది. మత ఘర్షణలమీద నిఖిలేశ్వర్, విహారి, బారహమతుల్లా, రావులపాటి సీతారామారావు, కమలాకాంత్, అద్భుతమైన కథలు తెలుగు పాఠకులకు అందించారు గతంలో... మతోన్మాదాన్ని తిప్పికొట్టే పరిష్కార దిశగా కథలు రావాలి. బాల కార్మిక వ్యవస్థపై "ఊరు పిలుస్తోంది" కథ ఆలోచింపజేస్తుంది. కృష్ణారెడ్డి, రాంరెడ్డి, కాంట్రాక్టర్ ఈశ్వరయ్య, లారీ డ్రైవర్ అల్లాభక్షు పాత్రలు... మన మధ్య నిత్యం నడయాడుతున్న సజీవ పాత్రలు.... బాగుంది. కథావస్తు ఎంపికలో చూపిన శ్రద్ధ, కథా శిల్పంలో మరింత దృష్టిపెట్టి ఉంటే ఇంకా బాగుండేది.

ప్రకృతిని, పచ్చదనాన్ని కోల్పోవడం వల్ల పర్యావరణానికి కలిగిన విచ్ఛిత్తిని విశ్లేషించిన కథే "దేవుళ్లు" (పేజీ224) ప్రింట్... మళ్లీ మళ్లీ ప్రచురణ వల్ల పాఠకునికి, చదువరికి ఇబ్బంది. (పేజీ 226, 228) "గరిక పోచలు" కథలో పాత్రల సంభాషణలు... అస్పష్టంగా ఉన్నాయి. కృష్ణా జిల్లా, తెలంగాణా జిల్లాల్లో ఒకేలా మాట్లాడరు కదా! అక్కడ బాబాయ్ అని పిలిస్తే, ఇక్కడ కాక అంటారు (పేజీ203). 'పంపించు' అని సర్కార్ జిల్లాల్లో అంటే 'తోలుకు రారాదె!' అని తెలంగాణాలో అంటారు. రచయిత ఏదో ఒక మాండలికం ఎంచుకుంటే బాగుండేది. రైతుల కష్టాలు.. బాధలు..చక్కగా విశ్లేషించిన కథ ఇది. కథకు వస్తువు, శిల్పంతో పాటు కథనం, భాష... చాలా అవసరం.

పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా గిరిజన పోరాటాన్ని "పోరువనంలో" ఆవిష్కరించారు. బాగుంది. అలాగే "వ్యామోహం" కై దారితీసిన సమాన్యుని కోర్కెలు.. కష్టాలు.. గ్లోబలైజేషన్ ప్రభావాన్ని 'వ్యామోహం' కథలో (పేజీ173) చక్కగా చెప్పారు రచయిత.

"తమసోమా జ్యోతిర్గమయా" కథ ఈ సంకలనానికి ఒక మైనస్ పాయింట్ – రచయిత సంప్రదాయ వాదుల గుర్తింపు కోసం, పండిత భాష ప్రయోగించారేమో? "వస్తువు ఎప్పటిదైనా పాత్రల సంభాషణలు కాకపోయినా కనీసం కథా కథనాన్నయినా వ్యవహారిక భాషలో రూపొందిస్తే బావుండేది" అన్న మేడిపల్లి రవికుమార్ అభిప్రాయం అక్షర సత్యం. రచయిత ఆలోచించాల్సిన అంశం.

తెలుగు సినిమా కథలా "కోకిల" కథ ఉంది. పాఠకుల్లో చైతన్యం, పరివర్తన కోరే కవి, రచయిత తాను సృష్టించిన (కథల్లో) పాత్రల్లోనూ పరివర్తన, చైతన్యం కనిపించాలి. ఝాన్సీ పాత్రను మరింత బలంగా అటు భర్తను, అత్తమామల్ని మార్చే దిశగా రాస్తే బాగుండేది.... ఇంట్లోంచి బైటకొస్తే సమస్య పరిష్కారం కాదుకదా! కొడుక్కి మళ్లీ పెళ్లి చేస్తారు. కథ మళ్లీ మొదటికొస్తుంది. ... సాధారణ కథలు కంచికి చేరతాయి. శిరంశెట్టి కథలు కష్ట జీవుల్ని విప్లవ కార్యాచరణకు కార్యార్థుల్ని చేస్తాయి. భవిష్యత్‌లో మరింత శక్తివంతంగా కాంతారావు గారి కలం కదలాలి.

- తంగిరాల చక్రవర్తి

క్రిస్‌మస్ కాంతులు

'వావ్! ఏం కాంతులు!! కళ్లు మిరుమిట్లుగొల్పుతున్నాయి. చూపు తిప్పుకోలేకపోతున్నాం. ఎంతసేపైనా అలా చూస్తుండాలనిపిస్తోంది' అనుకుంటున్నారు కదూ. మీకే కాదండీ. మాక్కూడా సేమ్ ఫీలింగ్. క్రిస్‌మస్‌కి ఈ మాత్రం వెలుగులు, కాంతులు లేకపోతే ఎలా చెప్పండి. 'ఇంతకీ ఇలా అలంకరించింది ఎక్కడ?' అనేగా మీ ప్రశ్న, ఒక చోట కాదండీ బాబూ! చాలా చోట్ల. ఎన్నని చెప్పమంటారు! మనీలా, లండన్, టోక్యో, బోస్టన్, టెక్సాస్... ఇంకా చాలా చాలా చోట్ల. అసలు పాయింట్ ఏంటంటే... వీటిని ఇంత అందంగా అదిరిపోయేలా ఆకట్టుకునేలా అలంకరించడానికి బోలెడంతమంది, బొచ్చెడంత సమయం వెచ్చించి, బోలెడన్ని బల్బులు ఉపయోగించారు తెల్సా. అయినా ఆ కష్టం, కృషి అంతా ఈ ఫొటోల్లో కనిపిస్తోందికదా.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకు్కూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం. 1,
అశోక్‌నగర్, హైదరాబాద్.

పేరు: సిహెచ్. భాగ్యలక్ష్మి
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: ప్రభుత్వ ఉన్నత పాఠశాల
లక్ష్యం: లాయర్ కావటం.
హాబీలు: డాన్సు చేయడం,
చిరునామా: సిహెచ్. భాగ్యలక్ష్మి
డాటరాఫ్ : చింతల కృష్ణయ్య,
మిరుదొడ్డి (గ్రామం),
మెదక్.

పేరు: ఎ. లోహిత్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం: డాక్టర్ కావటం.
హాబీలు: పుస్తకాలు చదవటం.
చిరునామా: ఎ. లోహిత్
సన్నాఫ్ : ఎ. సత్తయ్య
శివాజీ నగర్, మిరుదొడ్డి (మం),
మెదక్.

పేరు: పి. మహేష్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: ప్రభుత్వ ఉన్నత పాఠశాల
లక్ష్యం: ఐ.పి.ఎస్ ఆఫీసర్ కావడం.
హాబీలు: చదవటం,
చిరునామా: పి. మహేష్
సన్నాఫ్ : సత్తయ్య
మిరుదొడ్డి (గ్రామం),
మెదక్.

పేరు: ఆఫ్రీన్ అంజుం
చదువు: 10వ తరగతి
వయస్సు: 14 సం॥
స్కూలు: ఉమర్ అరబిక్ ఉన్నత పాఠశాల
లక్ష్యం: డాక్టర్ కావటం
హాబీలు: కథలు,
పుస్తకాలు చదవటం.
చిరునామా: ఆఫ్రీన్ అంజుం
డాటరాఫ్ : ఫైరోజ్ ఖాన్,
11/5 ఉస్మానియా కాలేజ్ రోడ్, కర్నూల్.

పేరు: నాయిని భవాని
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం,
లక్ష్యం : డాక్టర్ కావడం.
హాబీలు: పుస్తకాలు చదవటం,
చిరునామా: నాయిని భవాని
డాటరాఫ్ : నాయిని లింగం
ఆరెపల్లి (గ్రామం),
మిరుదొడ్డి (మండలం),
మెదక్.

పేరు: బోను శ్రావణ్ కుమార్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: రామకృష్ణ మిషన్
హై స్కూల్
లక్ష్యం: ఇంజనీర్ కావడం.
హాబీలు: క్రికెట్,
కంప్యూటర్ గేమ్స్ ఆడడం.
చిరునామా: బోను శ్రావణ్ కుమార్
సన్నాఫ్ : బి. సురేంద్రనాథ్,
తాడేపల్లి, గుంటూరు.

పేరు: ఎ.కవిత
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం,
లక్ష్యం : టీచర్ కావడం.
హాబీలు: పుస్తకాలు చదవటం,
చిరునామా: ఎ.కవిత
డాటరాఫ్ : ఎ. ఎల్లారెడ్డి,
లక్ష్మీ నగర్, మిరుదొడ్డి (మండలం),
మెదక్.